

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 353 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 24, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



పైసా.. పోదు పో !



విచ్చలవిడి ఖర్చులతో అప్పుల పాలైపోతున్నాం



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- నిధుల దుర్వినియోగానికి ప్రభుత్వాలే కారణం
- అడ్డగోలు ఖర్చులతో ఆగంపాలు చేస్తున్నారు
- సామ్ము ప్రజలది సంబరాలు పాలకులవి
- ప్రజాధనాన్ని పాడుపు చేయాల్సిన ప్రతి చోట అవినీతి పెరిగిపోతుంది
- లంచాలు లేకపోతే పనిచేయలెమనే అధికారుల సంఖ్య లెక్కకు మించిపోతుంది
- ఆదర్శవంతమైన అధికారులు వేళల్లో ఒక్కరు లభిస్తున్నారు
- కాంట్రాక్టు టెండర్ల రూపంలో వేల కోట్లు దుబారా ఖర్చుల పాలవుతున్నాయి
- కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పులకు అభివృద్ధి శూన్యం!
- రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో నిధుల వాడకంలో దుర్వినియోగం జరుగుతుంది
- పైసల ఖర్చులకు తగ్గ అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగడం లేదు
- డాక్టర్ బరిగెల శివ

2

ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన ప్రజాధనం పాలకుల ఆర్భాటాలకు, అధికారుల విచ్చలవిడి ఖర్చులకు బలైపోతోంది. దేశం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా ప్రభుత్వాల ఖర్చులకు మాత్రం అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. అభివృద్ధి పనుల పేరుతో వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా క్షేత్రస్థాయిలో నాణ్యమైన పనులు కనిపించడం లేదు. కాంట్రాక్టు టెండర్లు, రీ ఎస్టిమేషన్లు, రీ టెండర్ల ముసుగులో ప్రజాధనం పక్కదారి పడుతోంది. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ నుంచి అధికారిక సమావేశాల వరకు అనవసర ఖర్చులు ఖజానాకు భారంగా మారుతున్నాయి. ప్రజాధనాన్ని కాపాడాల్సిన అధికార యంత్రాంగంలోనే లంచాలు, అక్రమ బిల్లులు, అవినీతి వ్యవహారాలు పెరిగిపోతున్నాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు తెచ్చి ఖర్చు చేస్తున్నా ఆ స్థాయిలో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందడం లేదు. ప్రజలపై పన్నుల భారం మోపుతూ పాలకులు మాత్రం పాడుపు పాటించకపోవడం పాలనా వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తు తరాలపై అప్పుల భారం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పు తప్పదు. ప్రజాధనాన్ని సొంత ఆస్తిలా భావించి ప్రతి రూపాయికి జవాబుదారీతనంతో ఖర్చు చేసినప్పుడే నిజమైన ప్రజాస్వామ్య పాలన సాధ్యమని డాక్టర్ బరిగెల శివ హెచ్చరిస్తున్నారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఆకలెరుగని ఆయుధాలు!

ఆయుధాల తయారీకి లక్షల కోట్లు..

ఆకలి నిర్మూలనకు నిధుల కొరత ఎందుకు?

ప్రపంచ దేశాల అభివృద్ధి నమూనాపై ప్రశ్నలు.. మానవత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణుల సూచన

4



సమాజ సేవకులకు శాశ్వత గౌరవం దక్కుతుంది

యుగానికి ఒక్కరు ఆర్ఎస్పి లాంటి వాళ్లు జన్మిస్తారు

బహుజన విద్యా విప్లవానికి మార్గదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు ఘన సన్మానం

నిజాయితీగా బ్రతకాలంటే ఆత్మగౌరవం చాలా ప్రామాణికం

జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ దినపత్రిక తరపున ప్రత్యేక ఫోటో ఫ్రేమ్ బహూకరణ





ప్రజాధనాన్ని పాడుపు చేయాల్సిన ప్రభుత్వాలే విచ్చలవిడి ఖర్చులకు పాల్పడుతున్నాయి. ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న సామ్ము పాలకుల ఆర్భాటాలకు ఆవిరైపోతోంది. అభివృద్ధి పనుల పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. కాంట్రాక్టు టెండర్లు, రీ ఎస్టిమేషన్లు, రీ టెండర్ల రూపంలో ప్రజాధనానికి గండిపడుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అక్రమ బిల్లులు, లంచాల దందాలు పెచ్చుమీరుతున్నాయి. నిజాయితీగా పనిచేసే అధికారులకు ప్రాధాన్యం తగ్గి అవినీతిపరుల ఆగడాలు పెరుగుతున్నాయి. ఒకవైపు రాష్ట్రాలు, మరోవైపు కేంద్రం అప్పుల భారంతో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. అప్పులు తెచ్చి ఖర్చు చేస్తున్న నిధులకు తగ్గట్టుగా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదు. ప్రజల సామ్మును కాపాడాల్సిన పాలకులు, అధికారులు బాధ్యతను విస్మరిస్తే భవిష్యత్తు తరాలపై అప్పుల భారం తప్పదు. ప్రజాధనాన్ని పాడుపుగా వినియోగించి పారదర్శక పాలన అందించినప్పుడే దేశానికి నిజమైన అభివృద్ధి సాధ్యమని డాక్టర్ బరిగెల శివ హెచ్చరిస్తున్నారు. - హైద్రాబాద్, జై భీమ్ న్యూస్

వివరాలు 3లో

నెలకు రూ.3.20 లక్షల అద్దె వచ్చే భవనంపై ఐటీ శాఖ కొరడా! 2

లొంగిపోయిన మావోయిస్టులకు రూ.5.59 కోట్ల పునరావాస సాయం పంపిణీ 7

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

ఎలినో ప్రభావంతో బీడుగా మారిన పంట పొలాలు.. రైతులకు పరిహారం ఏదీ?

నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.50 వేల పరిహారం చెల్లించాలి ఎంసీపీఐ(యూ) డిమాండ్



హనుమకొండ, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)

ఎలినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంటలు సాగు చేయలేక నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎంసీపీఐ(యూ) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్. రెడ్డి హంస రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ మొదటి డివిజన్ పరిధిలోని ముచ్చర్ల నాగారం ప్రాంతంలో సాగుకు నోచుకోకుండా బీడుగా ఉన్న పంట పొలాలను పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పెట్టుబడులు పెట్టినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంటలు సాగు చేయలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులందరినీ గుర్తించి ఎకరానికి రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రుణమాఫీని తక్షణమే అమలు చేయడంతో పాటు రైతుబంధు పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. రైతులకు పెట్టుబడి సాయం అందించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు చేపట్టాలని ఎంసీపీఐ(యూ) జిల్లా పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, చీపురు ఓదయ్య, పార్టీ సభ్యులు మట్టేడ మొగిలి, రాజిరెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 75 ఫిర్యాదులు.. పరిష్కారంపై కమిషనర్ దృష్టి!

ప్రతి దరఖాస్తుపై తక్షణ చర్యలు తీసుకోవాలి.. జాప్యం సహించేది లేదు: కమిషనర్ టి.వెంకన్న



గ్రేటర్ వరంగల్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా 75 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని సంబంధిత విభాగాల అధికారులకు పంపిస్తూ ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అందిన ఫిర్యాదుల్లో అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 33, ఇంజనీరింగ్‌కు 15, హెల్త్ అండ్ శానిటేషన్‌కు 13, రెవెన్యూకు 8, నీటి సరఫరాకు 4, హార్టికల్చర్‌కు ఒకటి, విపత్తు నిర్వహణ విభాగానికి ఒక ఫిర్యాదు అందాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, సెక్రటరీ అనిల్ బాబు, పన్నుల అధికారి రామకృష్ణ, ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొబేషనరీ డీఎస్పీలకు పోలీస్ విధులపై దిశానిర్దేశం చేసిన వరంగల్ సీపీ ఎన్. శ్వేత

వరంగల్, 23 నవంబర్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)



ఇటీవల డీఎస్పీల నియామకాల్లో ఎంపికైన ఐదుగురు ప్రొబేషనరీ డీఎస్పీలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 24 వారాల పాటు నిర్వహించనున్న ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రొబేషనరీ డీఎస్పీలతో మాట్లాడిన సీపీ, శిక్షణ కాలాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పోలీస్ శాఖ పనితీరుపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల నిర్వహణ, నేరాల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో నేర్చుకోవాలని దిశానిర్దేశం చేశారు. పోలీస్ అధికారి విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, పారదర్శకత అత్యంత ముఖ్యమని సీపీ పేర్కొన్నారు. చట్ట పరిధిలో పనిచేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా కల్పించే విధంగా ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను భవిష్యత్తులో విధి నిర్వహణలో ఆచరణలో పెట్టాలని సీపీ తెలిపారు. సీపీని కలిసిన ప్రొబేషనరీ డీఎస్పీలలో ధారావత్ సభిత, పల్లేటి సాయి ప్రత్యూష్ రెడ్డి, బుషిరెడ్డి శంతన్ కుమార్ రెడ్డి, రావిరాల యశశ్విని, జేరిపోతుల ఆంజనేయులు ఉన్నారు.

పైసా పాడుపు..

విచ్చలవిడి ఖర్చులతో అప్పుల పాలైపోతున్నాం

నిధుల దుర్వినియోగానికి ప్రభుత్వాలే కారణం

అడ్డగోలు ఖర్చులతో ఆగంపాలు చేస్తున్నారు

సొమ్ము ప్రజలది సంబరాలు పాలకులవి

ప్రజాధనాన్ని పాడుపు చేయాల్సిన ప్రతి చోట అవినీతి పెరిగిపోతుంది

లంచాలు లేకపోతే పనిచేయలేమనే అధికారుల సంఖ్య లెక్కకు మించిపోతుంది

ఆదర్శవంతమైన అధికారులు వేళల్లో ఒక్కరు లభిస్తున్నారు

కాంట్రాక్టు టెండర్ల రూపంలో వేల కోట్లు దుబారా ఖర్చుల పాలవుతున్నాయి

కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పులకు అభివృద్ధి శూన్యం !

రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో నిధుల వాడకంలో దుర్వినియోగం జరుగుతుంది

పైసల ఖర్చులకు తగ్గ అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగడం లేదు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజాధనాన్ని దుర్వినియోగపరచడం నేరమని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ వ్యవస్థలలో ప్రజాధనం ప్రభుత్వ కార్యాలయాల ధనాన్ని దుర్బలంగానూ, దుబారాగాను వాడగానికి ఉపయోగిస్తున్నారని హెచ్చరించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యక్ష కార్యక్రమాల కొరకు ప్రభుత్వ వ్యవస్థలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఉపయోగించే ధనం కన్నా పరోక్షంగా ప్రభుత్వ కార్యాలయాలు నడుపుదలకు కేటాయిస్తున్న సొమ్ము పెద్ద మొత్తంలో దుబారాగా వాడబడుతుందని నిలదీశారు. దేశం విపరీతమైన అప్పుల్లో ఉందని అయినప్పటికీ ప్రజల నుండి వసూళ్లు చేస్తున్న పన్నులను దౌర్జన్యంగా రాబడుతున్నారని మండిపడ్డారు. దేశంలో ప్రతి రాష్ట్రంలో ప్రజా శ్రేయస్సు కొరకు ప్రభుత్వ శ్రేయస్సు కొరకు ఆయా ప్రాంతాల అభివృద్ధి కొరకు కాంట్రాక్టుల రూపంలో అభివృద్ధి పనుల మీద ఖర్చు చేస్తున్న సొమ్ము వేల కోట్ల రూపాయలు లక్షల కోట్ల రూపాయలకు చేరిపోతున్నాయని దానితోపాటు నాణ్యత లేని పనుల కోసం వేల కోట్లు ఖర్చు చేయడం ప్రభుత్వాలకు సునాయసమైన మార్గం లాగా అనిపిస్తుందని గుర్తుచేశారు. ప్రతి ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం టెండర్ల రూపంలో పిలుపునిస్తూ "లో" కాస్ట్ టెండర్ల కొరకు అభివృద్ధి పనుల కాంట్రాక్టులు అప్పగిస్తూ ఆయా ప్రభుత్వాలు ప్రభుత్వాల ఆధీనంలో చేపడుతున్న అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లతో కాల పరిమితి ఏర్పాటు చేసుకొని పూర్తి చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుండగా కాంట్రాక్టు పనుల మధ్యస్థకాలంలో రిటెండర్లను ప్రతిపాదించే విధంగా రీ ఎస్టిమేషన్ బడ్జెట్లతో ప్రభుత్వ సొమ్మును ప్రజల సొమ్మును దుబారాగా ఖర్చు చేస్తున్నారని అన్నారు. కొన్ని రాష్ట్రాల్లోనైతే కక్ష సాధింపుల కోసమే ప్రజా సొమ్మును వాడుతూ పంతం నెగ్గించుకునే క్రమంలో వేలకోట్ల రూపాయలను కాంట్రాక్టు పనుల కోసం లోయస్ట్ ఎస్టిమేషన్స్ కు మించి వాడుతున్నారని వాటికి లెక్క పత్రాలు ఉండటం లేదంటూ మండిపడ్డారు. ప్రభుత్వ ఆధీనంలో జరుగుతున్న అధికారిక సమావేశాల కొరకు లెక్కలేనంత సొమ్మును వృధాగా ఖర్చు చేస్తున్నారని ప్రజాప్రతినిధుల సమావేశాలకు ప్రజాప్రతినిధుల పబ్లిక్ మీటింగ్లకు లెక్కలేనంత సొమ్మును ఖర్చు చేస్తుండడం వల్ల ప్రభుత్వాల ఖజానాలో చేరబడుతున్న సొమ్ము ఎప్పటికప్పుడు ఖర్చు చేయబడుతుందని సూటిగా నిలదీశారు.

అవధులు దాటుతున్న అడ్డగోలు ఖర్చు..

ప్రజాధనాన్ని పొదుపు చేస్తూ కాపాడాల్సిన ప్రభుత్వ వ్యవస్థలు ప్రభుత్వ వ్యవస్థలలోని అధికారులు విచ్చలవిడితనానికి పాల్పడుతూ అధికారిక హోదాలో కొనసాగుతున్నంతకాలం అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వ కార్యాలయంలలోని సొమ్మును ఖర్చు చేస్తూండడమే కాకుండా వాటన్నిటికీ దొంగ బిల్లులను చేరుస్తూ నియమాలకు విరుద్ధమైన బిల్లులతో అవినీతికి పాల్పడుతున్నారని హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కుతున్న ప్రభుత్వ అధికారులు ఎంత దుర్మార్గంగా అవినీతిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారో వాళ్లు విధుల్లో నిర్వహిస్తున్న పనులను చూసి అవినీతి నిరోధక శాఖ అధికారులే బిద్దర పోతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను అధికార మేధావులు ప్రజాసేవ కోసం ఉపయోగించే దానికన్నా అక్రమ సంపాదన అవినీతి సంపాదన సంపాదించుకునే దానిమీద ఎక్కువ శాతం మనసు కేంద్రీకరిస్తూ అవినీతి సొమ్ముపై లెక్కలేనంత ఆసక్తిని,మోజును పెంచుకుంటూ ప్రభుత్వ వ్యవస్థలలోని సొమ్మును దొడ్డిదారిలో మింగి వేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిచోట ప్రజాధనాన్ని పొదుపుగా ఖర్చు చేస్తేనే ఆయా రాష్ట్రాలు అప్పులపాలు కాకుండా ఉంటాయని అలా కాకుండా ప్రతి రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు అధికార కార్యాలయ నిర్వహణలలో పరిధిలకు మించి ఖర్చు చేస్తుండడం వల్ల ప్రజాధనం ప్రభుత్వ ధనం వృధా చేయబడుతుందని గుర్తించాల్సి ఉందన్నారు. ఒకవైపు ప్రభుత్వ వ్యవస్థలన్నీ నాశనం అయిపోతుంటే మరోవైపు ప్రభుత్వ వ్యవస్థల అభివృద్ధి అంటూ అధికార యంత్రాంగం ఖర్చు చేస్తున్న సొమ్మంతా ఎటు పోతుందో ఎవ్వరికి అంత చిక్కడం లేదన్నారు.కొన్ని సందర్భాలను గమనిస్తుంటే అధికార హోదాలు అనేవి ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ అధికార బలం నిరూపించుకోవడం కోసం మాత్రమే కొనసాగుతున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ప్రజలకు మేలు చేయాలనుకునే అధికార యంత్రాంగాలు ప్రజాధనాన్ని పొదుపుగా ఖర్చు చేయడమే కాకుండా అధికార యంత్రాంగాలు నీతి నియమాలతో నిజాయితీతో ముందుకు నడవగలవని అలాంటి అధికార యంత్రాంగాలు ప్రస్తుత కాలంలో భారత దేశ వ్యాప్తంగా ఎక్కడ కనిపించకపోవడం గమనార్హం అన్నారు. ప్రజలు పన్నులు చెల్లించలేక ప్రాణాలు కోల్పోతుంటే అధికారులు అధికార యంత్రాంగాలు ప్రజా సొమ్మును అవినీతి రూపంలో దండుకోవడం కోసం పోటీపడుతున్నారని ఎద్దేవ చేశారు. ప్రతి రాష్ట్రంలో పెరిగిపోతున్న అప్పులకు ప్రధాన కారణం ప్రభుత్వ యంత్రాంగాలైన ప్రజా ప్రతినిధులైన ప్రజా సొమ్మును పొదుపుగా ఖర్చు చేయలేకపోవడమే కారణమంటూ గుర్తు చేస్తూ ప్రజా సొమ్మును పొదుపుగా ఖర్చు చేస్తూ ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఏ రాష్ట్రంలో చూసిన ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి కుంభకోణాల్లో మునిగితేలుతున్నాయని వాటి వల్ల ప్రభుత్వాలే కూలిపోయే పరిస్థితి ఏర్పాడాల్సి వస్తుందన్నారు. ఒకవైపు ఏ రాష్ట్ర ప్రభుత్వంలో చూసిన నిధుల కొరత ఉంటుందని తెలుపుతూనే లక్షలాది కోట్ల రూపాయలను అప్పులు తెచ్చి మరీ ఖర్చు చేస్తుండడం ఖర్చు చేస్తున్న సొమ్ముకు అభివృద్ధిని చూపించకపోవడం ఎంత మోసమో ఇటు ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు అటు పన్నులు చేస్తూ చెల్లిస్తున్న ప్రజలు మరోవైపు ప్రభుత్వాలకు రుణాలు ఇస్తున్న బ్యాంకులు సమాలోచన చేయాల్సిన అవసరాలు ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ప్రజాధనాన్ని కాపాడడంలో ఉన్నంత ఆత్మగౌరవం ఎక్కడ ఉండదని గుర్తుంచుకోవాలన్నారు. ఏ రాజకీయ నాయకుడైన ఏ ప్రభుత్వాధికారైనా వాళ్లు నిర్వహించుకుంటున్న కార్యక్రమాలకు ప్రజాధనాన్ని ఉపయోగించకుండా సొంత నిధులతో కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని ఇతవు పలికారు.

నెలకు రూ.3.20 లక్షల అద్దె వచ్చే భవనంపై ఐటీ శాఖ కొరడా!

బినామీ ఆస్తిగా అనుమానం.. అసలు యజమాని ఎవరనే దానిపై అధికారుల ఆరా

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

తెలంగాణకు చెందిన గోల్డ్ మ్యాన్ యాదగిరి చిన్న గౌడ్ అలియాస్ దర్గా చిన్న పహిల్వాన్‌కు సంబంధాలున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ భవనంపై ఆదాయపు పన్ను శాఖ బినామీ నిరోధక విభాగం కీలక చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో ఉన్న నివాస భవనంతో పాటు దాని ద్వారా వస్తున్న అద్దె ఆదాయాన్ని తాత్కాలికంగా అటాచ్ చేసింది. నెలకు ఏకంగా రూ.3.20 లక్షల అద్దె ఆదాయం వస్తున్న ఈ భవనం వెనుక అసలు యజమాని ఎవరనే కోణంలో అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

బావమరిది పేరుతో ఆస్తి రిజిస్ట్రేషన్!

దర్యాప్తు అధికారుల వివరాల ప్రకారం.. ఈ భవనం చిన్న గౌడ్ బావమరిది యాదగిరి ప్రణయ్ గౌడ్ పేరు మీద రిజిస్టర్ అయింది. అయితే ఆస్తికి సంబంధించిన అసలు పెట్టుబడి మరొకరిది కావచ్చని, ప్రణయ్ గౌడ్ పేరును బినామీగా ఉపయోగించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

10 ఫ్లాట్లు.. నెలకు రూ.3.20 లక్షల ఆదాయం!

రాయదుర్గంలోని ఈ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో ఐదు అంతస్తులు ఉన్నాయి. ప్రతి అంతస్తులో రెండు 2-డీఎఖ ఫ్లాట్లు ఉండగా, మొత్తం 10 ఫ్లాట్ల నుంచి నెలకు రూ.3.20 లక్షల అద్దె వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భారీ అద్దె ఆదాయంపై కూడా విచారణ కొనసాగుతోంది.

రూ.26.70 లక్షలకు భూమి కొనుగోలు.. డబ్బులు ఎక్కడివి?

2019 జూలై 1న రాయదుర్గం నవ్ ఖాల్సా గ్రామ పరిధిలో 222 చదరపు గజాల స్థలాన్ని రూ.26.70 లక్షలకు కొనుగోలు చేసినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇందులో రూ.1.70 లక్షలు నగదు రూపంలో, మిగిలిన రూ.25 లక్షలు మూడు బ్యాంకు లావాదేవీల ద్వారా చెల్లించినట్లు గుర్తించారు. అయితే భూమి కొనుగోలు చేసిన సమయంలో ప్రణయ్ గౌడ్‌కు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం లేదని దర్యాప్తులో తేలినట్లు సమాచారం. దీంతో భూమి కొనుగోలు, భవన నిర్మాణానికి అవసరమైన నిధులు ఎక్కడి నుంచి వచ్చాయనే అంశంపై ఐటీ అధికారులు దృష్టి సారించారు.



బావమరిదే పెట్టుబడి పెట్టినట్లు వివరణ!

భూమి కొనుగోలు, భవన నిర్మాణానికి తానే డబ్బులు సమకూర్చినట్లు చిన్న గౌడ్ విచారణలో వెల్లడించినట్లు సమాచారం. తనకు నెలకు రూ.1.76 లక్షలు తిరిగి వస్తున్నాయని, గతంలో ఇచ్చిన అప్పుకు సంబంధించిన చెల్లింపులేనని వివరించినట్లు తెలుస్తోంది. అయితే ఆ అప్పుకు సంబంధించిన పత్రాలు లేకపోవడం, నిర్మాణ సంస్థకు చెల్లింపుల కోసం రుణం తీసుకున్న ఆధారాలు లభించకపోవడంతో అధికారులకు ఆ వివరణపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

బినామీ చట్టం కింద అటాచ్‌మెంట్ ఆదేశాలు!

నవంబర్ 17న జాయింట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ అటాచ్‌మెంట్‌కు ఆమోదం తెలిపినట్లు సమాచారం. బినామీ ఆస్తుల నిషేధ చట్టం-1988లోని సెక్షన్ 24(4)(ఖ)(ఱ) కింద ఆదేశాలు జారీ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత అధికారుల అనుమతి లేకుండా ఆస్తిని విక్రయించడం, బదిలీ చేయడం లేదా ఇతర లావాదేవీలు నిర్వహించడం సాధ్యం కాదు.

900 గ్రాముల బంగారం.. 700 గ్రాములకు లెక్కలు లేవు!

గత ఏప్రిల్ 3న చిన్న గౌడ్ ఆర్థిక లావాదేవీలపై అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. టెలివిజన్, యూట్యూబ్ ఇంటర్వ్యూలను పరిశీలించి ఆయనను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గుర్తించిన 900 గ్రాముల బంగారంలో 700 గ్రాములకు సంబంధించిన లెక్కలు చూపలేకపోవడంతో వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ బంగారం విలువ సుమారు రూ.కోటి ఉంటుందని అంచనా. మరోవైపు భూములు, అద్దె ఆదాయం వంటి ఆస్తులు ఉన్నప్పటికీ ఆదాయపు పన్ను రిటర్నుల్లో ఏడాదికి సుమారు రూ.4 లక్షల ఆదాయం మాత్రమే చూపిన అంశంపైనా అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అసలు యజమాని ఎవరు? పెట్టుబడి ఎవరిది?

నెలకు రూ.3.20 లక్షల అద్దె ఆదాయం వస్తున్న భవనం ఎవరి పెట్టుబడితో నిర్మితమైంది? భూమి కొనుగోలు నుంచి నిర్మాణం వరకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? బినామీ పేరుతో ఆస్తులు ఉన్నాయా? అసలు లబ్ధిదారుడు ఎవరు? అనే ప్రశ్నలకు దర్యాప్తు పూర్తయిన తర్వాతే స్పష్టత రానుంది. బినామీ ఆస్తులపై కేంద్ర ఆదాయపు పన్ను శాఖ తీసుకుంటున్న చర్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ వ్యవహారంలో తుది నిర్ధారణ దర్యాప్తు, చట్టపరమైన ప్రక్రియ అనంతరమే వెలువడాల్సి ఉంది.

సమాజ సేవకులకు శాశ్వత గౌరవం దక్కుతుంది





యుగానికి ఒక్కరు ఆర్ఎస్పి లాంటి వాళ్లు జన్మిస్తారు.

బహుజన విద్యా విప్లవానికి మార్గదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు ఘన సన్మానం.

నిజాయితీగా బ్రతకాలంటే ఆత్మగౌరవం చాలా ప్రామాణికం.

జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ బరిగెల శివ.

జై భీమ్ దినపత్రిక తరపున ప్రత్యేక ఫోటో ఫ్రేమ్ బహూకరణ.

హైద్రాబాద్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)

బహుజన సమాజంలో విద్యా చైతన్యం, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో విశేష కృషి చేసిన మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు జన్మదిన సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జై భీమ్ దినపత్రిక తరఫున ప్రత్యేకంగా రూపొందించిన డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఫోటో ఫ్రేమ్‌ను ఆయనకు ఆత్మీయంగా బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత ప్రయాణం, విద్యారంగానికి చేసిన సేవలు, సామాజిక మార్పు కోసం సాగించిన కృషి, బహుజన సమాజ అభ్యున్నతికి అవసరమైన నాయకత్వం వంటి అంశాలపై చర్చించారు. పోలీస్ అధికారిగా తన వృత్తిపరమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శిగా పనిచేసిన సమయంలో పేద, గ్రామీణ, అణగారిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ విశేష కృషి చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఉన్నత లక్ష్యాల పట్ల నిబద్ధత పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టారు. పేద కుటుంబాల పిల్లలు సైతం అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో విద్యారంగంలో ఆయన చేసిన కృషి అనేక మందికి స్ఫూర్తిగా నిలిచిందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని నిరూపించిన వ్యక్తిత్వం డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, విద్య, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను సమాజంలో బలంగా నిలబెట్టేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. అణగారిన వర్గాల హక్కులు, యువత భవిష్యత్తు, విద్యా అవకాశాలు, సామాజిక గౌరవం వంటి అంశాలపై ఆయన సాగిస్తున్న ప్రయాణం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ఒక వ్యక్తి ఎదగడం మాత్రమే కాకుండా, తన సమాజంలోని వేలాది మంది ఎదగడానికి మార్గం చూపడమే నిజమైన నాయకత్వమని పేర్కొంటూ, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ రాబోయే రోజుల్లో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని బహుజన సమాజ అభ్యున్నతికి మరిన్ని సేవలు అందించాలని డాక్టర్ బరిగెల శివ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బరిగెల శివ, ఎమ్మెల్సీ అభ్యర్థి, జై భీమ్ టీవీ ఫౌండర్ అండ్ చైర్మన్, ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు పాల్గొని డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిరమ్మ బీమా నమోదుకు గడువు.. రోజుకు 150 దరఖాస్తుల లక్ష్యం!

పన్నుల వసూళ్లలో వేగం పెంచాలి.. భవన అనుమతులకు క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి

అధికారులకు బల్దియా కమిషనర్ టి.వెంకన్న ఆదేశాలు

గ్రేటర్ వరంగల్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్):

ఇందిరమ్మ కుటుంబ బీమా నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి కేంద్రంలో రోజుకు కనీసం 150 దరఖాస్తులకు పైగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఇందిరమ్మ కుటుంబ బీమా నమోదు, ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లు, తాగునీటి సరఫరా, భవన నిర్మాణ అనుమతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 కేంద్రాల్లో కొనసాగుతున్న బీమా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, డివిజన్ల వారీగా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రెవెన్యూ అధికారులు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు బీమా నమోదుతో పాటు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే సాయంత్రం వేళల్లోనూ నమోదు ప్రక్రియ కొనసాగించాలని ఆదేశించారు. ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మెప్మా అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ఏఈలు, డీఈలు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించి పైపులైన్ లీకేజీలను గుర్తించి వెంటనే అరికట్టాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. మరోవైపు భవన నిర్మాణ అనుమతుల జారీలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి సెట్‌బ్యాక్‌లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతుల ప్రక్రియను



ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. సరైన పరిశీలన లేకుండా అనుమతులు జారీ చేయడం వల్ల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీలో సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. నిర్మాణ దశలోనే నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, సెక్రటరీ అనిల్ బాబు, ఎంహెచ్ఓలు డాక్టర్ రాజేష్, కమల్ చంద్ర, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాన్వకేషన్‌కు కాకతీయ యూనివర్సిటీ ముస్తాబు..

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

ఏడు రోజుల ప్రత్యేక శిబిరం.. ఫస్ట్ గేట్ వరకు పారిశుద్ధ్య కార్యక్రమం

కేయూ క్యాంపస్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)

ఈ నెల 28న కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న 24వ స్నాతకోత్సవం నేపథ్యంలో విశ్వవిద్యాలయాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేక శిబిరం చేపట్టారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 28వ తేదీ వరకు ఏడు రోజుల ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రొఫెసర్ ఈసం నారాయణ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ శిబిరంలో 50 మంది విద్యార్థినీ విద్యార్థులు వాలంటీర్లుగా పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల నుంచి విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం (ఫస్ట్ గేట్) వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.



స్నాతకోత్సవానికి వచ్చే అతిథులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్, అన్వేష్, బుచ్చయ్య తదితరులు సహకరిస్తున్నారు.

శిలాఫలకాల పాలన మీది.. అభివృద్ధి పరుగులు మావి!

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పుల కుప్పగా తెలంగాణ..

అభివృద్ధి అంతా కాగితాలకే పరిమితం!

కాళోజీ కళాక్షేత్రం, రింగ్ రోడ్డు, విమానాశ్రయంపై గత ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్యే

రూ.550 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు.. కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

జీవోలు, నిధుల లెక్కలతో బహిరంగ చర్చకు సిద్ధం..

కేటీఆర్‌కు నాయిని విసిరిన సవాల్





హనుమకొండ, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. కేటీఆర్‌కు దమ్ముంటే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. సోమవారం హనుమకొండలోని డీసీసీ భవన్‌లో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.80 కోట్ల నిధులతో పనులను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. కళాక్షేత్రం నిర్మాణ నాణ్యత, నిధుల వినియోగంపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు. రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు సంబంధించిన జీవో రద్దయిందని, విమానాశ్రయానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరో 253 ఎకరాల భూమిని రూ.205 కోట్లకు పైగా వ్యయంతో సేకరించిందని వివరించారు. నగర తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.550 కోట్లతో వాటర్ వర్క్స్ ఆధునీకరణ చేపట్టామని, పైపులైన్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనులపై జీవోలు, నిధుల కేటాయింపులు, ఆధారాలతో హనుమకొండ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో విఫలమైందని, నిరుపయోగంగా ఉన్న ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు అందిస్తోందన్నారు. తెలంగాణను సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన గత పాలకులు మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఇబ్బందులు తప్పవని విమర్శించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో కుడా చైర్మన్ గుండు సుధారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట్రాజం, హనుమకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మురళ జ్యోతి ప్రమాణ స్వీకారం

వైస్ చైర్‌పర్సన్‌గా జనసేన కౌన్సిలర్ తొపరాల కళ్యాణ్ చక్రవర్తి ఎన్నిక

నిడదవోలు / రాజమహేంద్రవరం, 23 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)





నిడదవోలు మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా మురళ జ్యోతి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపాలిటీ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్‌పర్సన్‌తో పాటు నూతనంగా ఎన్నికైన 32 మంది వార్డు సభ్యులు చట్ట నిబంధనల ప్రకారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియను ప్రత్యేక అధికారి ఏ. దుర్గేష్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ ఎన్నికలో జనసేన పార్టీ కౌన్సిలర్ తొపరాల కళ్యాణ్ చక్రవర్తి వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఆయన పేరును 8వ వార్డు కౌన్సిలర్ గంగుల వెంకటలక్ష్మి ప్రతిపాదించగా, 6వ వార్డు కౌన్సిలర్ తోరుగోపు సంజీవ సాగర్ బలపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తోట శ్రీకృష్ణవేణి, మున్సిపల్ అధికారులు, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

ఘనంగా సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలు

పల్లకి సేవలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు మడికొండ సంపత్ కుమార్

పరకాల, 23 నవంబర్(జై భీమ్ న్యూస్)



సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సత్యసాయి భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లకి సేవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యసాయి బాబా బోధించిన సేవా మార్గం, ఆధ్యాత్మిక సందేశాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మికత, ధార్మికతతో పాటు సమాజ సేవకు బాబా అందించిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. గొప్ప మానవతావాదిగా ప్రజల హృదయాల్లో సత్యసాయి బాబా శాశ్వత స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. బాబా జయంతి సందర్భంగా భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికలు నిర్వహించండి..

గ్రామాభివృద్ధికి ఆటంకం తొలగించండి!
ఖాళీగా ఉన్న సర్పంచ్ స్థానాన్ని భర్తీ చేయాలని కలెక్టర్‌కు లెంకాలపల్లి గ్రామస్తుల వినతి
సర్పంచ్ మృతి తర్వాత నిలిచిన అభివృద్ధి పనులు..
తక్షణ ఎన్నికలకు గ్రామస్థుల డిమాండ్



లెంకాలపల్లి, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్):

గ్రామ సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో లెంకాలపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న సర్పంచ్ స్థానానికి నిబంధనల ప్రకారం వెంటనే ఎన్నికలు నిర్వహించి గ్రామానికి కొత్త సర్పంచ్‌ను ఎన్నుకునే అవకాశం కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపెల్లి అశోక్, మాజీ సర్పంచ్ గన్నెబోయిన చేరాలు గౌడ్ మాట్లాడుతూ.. కస్తూరి విజయలక్ష్మి రవీందర్ సర్పంచ్‌గా ఎన్నికైన కొద్దికాలంలోనే గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. దాతల సహకారంతో వాటర్ ప్లాంట్, వైకుంఠ రథం, విద్యుత్ కొత్త లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, బోరుబావులు, ఎర్త్‌వర్క్ వంటి పనులకు చొరవ తీసుకున్నారని గుర్తుచేశారు. గ్రామస్తులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. తొమ్మిది నెలలు కూడా పదవీకాలం పూర్తికాకుండానే సర్పంచ్ మృతి చెందడంతో గ్రామంలో నాయకత్వ లోటు ఏర్పడిందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి స్పందించి ఎన్నికల నిబంధనల ప్రకారం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి ఖాళీగా ఉన్న స్థానాన్ని భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోయిన పోషాలు యాదవ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సృజనా రత్నాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు ఆకుల సాంబారావు, ప్రస్తుత వార్డు సభ్యులు గడ్డమీద బాబు గౌడ్, మామిండ్లపల్లి రాణి రాజు, యువజన నాయకులు మేకల వెంకటేష్ ముదిరాజ్, నానపోయిన కిరణ్ యాదవ్, నాతి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాన్వకేషన్ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

హన్మకొండ, 23 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)



కాకతీయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 28న నిర్వహించనున్న 24వ స్నాతకోత్సవం (కాన్వకేషన్) నేపథ్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 21 నుంచి 28వ తేదీ వరకు కొనసాగుతున్న ఈ శిబిరం ప్రొఫెసర్ ఈసం నారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. కుమారస్వామి తెలిపారు. ఈ శిబిరంలో 50 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా పాల్గొంటున్నారు. అధ్యాపకులు డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్, అన్వేష్, బుచ్చయ్య తదితరులు శిబిర నిర్వహణకు సహకరిస్తున్నారు. స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాలయాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల నుంచి యూనివర్సిటీ ప్రధాన ద్వారం (ఫస్ట్ గేట్) వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. విశ్వవిద్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ఈ ప్రత్యేక శిబిరం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

ఆకలెరుగని ఆయుధాలు!

ఆయుధాల తయారీకి లక్షల కోట్లు.. ఆకలి నిర్మూలనకు నిధుల కొరత ఎందుకు?
ప్రపంచ దేశాల అభివృద్ధి నమూనాపై ప్రశ్నలు..
మానవత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణుల సూచన

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్):

ప్రపంచం శాస్త్రసాంకేతిక రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అంతరిక్ష పరిశోధనలు, కృత్రిమ మేధస్సు, ఆధునిక వైద్య సాంకేతికతలో అద్భుతమైన విజయాలు సాధిస్తోంది. మరోవైపు దేశాల రక్షణ పేరుతో క్షిపణులు, యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలు, అణ్వాయుధాల తయారీకి ప్రపంచ దేశాలు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. అయితే ఇంతటి సాంకేతిక, ఆర్థిక సామర్థ్యం ఉన్న ప్రపంచం కోట్లాది మంది ప్రజల ఆకలిని మాత్రం పూర్తిస్థాయిలో నిర్మూలించలేకపోతోంది. ఆయుధాల తయారీకి అపారమైన సంపదను వెచ్చిస్తున్న దేశాలు పేదల కడుపు నింపేందుకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యతలపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ప్రపంచ సైనిక వ్యయం ఆకాశమే హద్దు

అంతర్జాతీయ శాంతి పరిశోధనా సంస్థ గణాంకాల ప్రకారం 2024లో ప్రపంచ సైనిక వ్యయం సుమారు 2.718 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. గత ఏడాదితో పోలిస్తే ఈ వ్యయం 9.4 శాతం పెరిగింది. ప్రపంచ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 2.5 శాతం రక్షణ రంగానికే ఖర్చు చేయడం గమనార్హం. దేశాల మధ్య సరిహద్దు వివాదాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఉగ్రవాద ముప్పులు, ఆధిపత్య పోటీలు ఆయుధ వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. ఒక దేశం అత్యాధునిక ఆయుధాన్ని కొనుగోలు చేస్తే ప్రత్యర్థి దేశం అంతకంటే శక్తివంతమైన ఆయుధాన్ని సమకూర్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ పోటీ చివరకు అంతులేని ఆయుధ సమీకరణకు దారితీస్తోంది. దేశ రక్షణ అవసరమే అయినప్పటికీ ప్రజల ప్రాథమిక అవసరాలను విస్మరించే స్థాయికి సైనిక వ్యయం చేరకూడదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కోట్లాది మందిని వెంటాడుతున్న ఆకలి

ఐక్యరాజ్యసమితి నివేదికలు ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రత, పోషకాహార లోపం ఇంకా తీవ్రమైన సమస్యలుగానే ఉన్నాయని స్పష్టం చేస్తున్నాయి. ఆకలి అనేది కేవలం భోజనం దొరకకపోవడం మాత్రమే కాదు. సరైన పోషకాహారం అందకపోవడం వల్ల చిన్నారుల ఎదుగుదల మందగించడం, రోగనిరోధక శక్తి తగ్గడం, గర్భిణులు, బాలింతలు అనారోగ్య సమస్యలు ఎదుర్కోవడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పిల్లలకు పోషకాహారం అందకపోతే వారి శారీరక ఎదుగుదలతో పాటు మేధో వికాసం కూడా దెబ్బతింటుంది. ఇది భవిష్యత్తు తరాల విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలపై ప్రభావం చూపుతుంది. ఆకలి సమస్య ఒక వ్యక్తికే పరిమితం కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధిని ప్రభావితం చేస్తోంది.

ఆహారం ఉన్నా ఆకలి ఎందుకు?

ప్రపంచంలో ఆహార ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ పేదరికం, నిరుద్యోగం, వాతావరణ మార్పులు, కరువులు, వరదలు, ఆహార ధరల పెరుగుదల, యుద్ధాలు, రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రాంతాల్లో ప్రజలకు తగిన ఆహారం అందడం లేదు. కొన్ని ప్రాంతాల్లో ఆహారం అందుబాటులో ఉన్నప్పటికీ కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత ప్రజలకు ఉండటం లేదు. యుద్ధాల కారణంగా వ్యవసాయ భూములు నాశనం కావడం, రవాణా వ్యవస్థలు దెబ్బతినడం, ఆహార సరఫరాకు ఆటంకాలు ఏర్పడటం కూడా ఆకలి సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. అందువల్ల ఆహార ఉత్పత్తితో పాటు సమర్థవంతమైన పంపిణీ వ్యవస్థ, పేదలకు కొనుగోలు శక్తి, రైతులకు మద్దతు అవసరం.

ఆయుధాల వ్యయంలో ఒక్క శాతమైనా మానవాభివృద్ధికి!

ప్రపంచ సైనిక వ్యయాన్ని పూర్తిగా నిలిపివేయడం సాధ్యం కాకపోయినా అనవసరమైన ఆయుధ పోటీని తగ్గించడం ద్వారా గణనీయమైన నిధులను ఆదా చేయవచ్చు. 2024లో నమోదైన 2.718 లక్షల కోట్ల డాలర్ల ప్రపంచ సైనిక వ్యయంలో ఒక్క శాతం అంటే సుమారు 271.8 బిలియన్ డాలర్లు. ఇంతటి మొత్తాన్ని ఆకలి నిర్మూలన, విద్య, వైద్యం, వ్యవసాయం, పేదరిక నిర్మూలన వంటి రంగాలకు మళ్లించే అవకాశాలను ప్రపంచ దేశాలు పరిశీలించాల్సిన అవసరం ఉంది. దేశ భద్రత అంటే సరిహద్దులను కాపాడుకోవడం మాత్రమే కాదు. దేశంలోని ప్రతి పౌరుడికి ఆహారం, ఆరోగ్యం, విద్య, ఉపాధి కల్పించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత.

భారతదేశంలోనూ పోషకాహారంపై ప్రత్యేక దృష్టి అవసరం

భారతదేశం వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ పోషకాహార లోపం, చిన్నారుల్లో ఎదుగుదల సమస్యలు, రక్తహీనత వంటి సవాళ్లు కొనసాగుతున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరాలి. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందించాలి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఆహార ధాన్యాల నిల్వ, పంపిణీ వ్యవస్థలను మరింత పటిష్టం చేయాలి. ప్రభుత్వాలు నిధుల వినియోగంపై పారదర్శకతతో పాటు జవాబుదారీతనాన్ని పాటించాలి.

శాంతి స్థాపనే నిజమైన విజయం

ప్రపంచ దేశాలు శాంతి గురించి మాట్లాడుతూనే ఆయుధ పోటీలో మునిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రతి అంతర్జాతీయ సమస్యకు యుద్ధమే పరిష్కారం కాదు. దౌత్య చర్చలు, పరస్పర విశ్వాసం, అంతర్జాతీయ సహకారం ద్వారా అనేక సమస్యలను పరిష్కరించవచ్చు. యుద్ధాలను నివారించడం ద్వారా వేలాది ప్రాణాలను కాపాడటమే కాకుండా అపారమైన ఆర్థిక వనరులను ప్రజల సంక్షేమానికి వినియోగించవచ్చు. ప్రపంచ నాయకులు అత్యాధునిక ఆయుధాల తయారీలో పోటీ పడటంతో పాటు ఆకలిని నిర్మూలించడంలోనూ పోటీ పడాలి.

మానవత్వమే అభివృద్ధికి అసలైన కొలమానం

ప్రపంచంలో ఆహార ఉత్పత్తి, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక వనరులు ఉన్నప్పటికీ ఆకలి కొనసాగుతోందంటే సమస్య వనరుల కొరతలోనే కాకుండా వాటి పంపిణీ, వినియోగం, ప్రాధాన్యతల్లోనూ ఉందని స్పష్టమవుతోంది. ఆకలితో ఉన్న చిన్నారికి ఆయుధాల బలం అవసరం లేదు. అన్నం కోసం ఎదురుచూస్తున్న తల్లికి యుద్ధ విమానాలు అవసరం లేదు. ఉపాధి కోల్పోయిన రైతుకు క్షిపణులు అవసరం లేదు. వారికి కావాల్సింది ఆహారం, ఆరోగ్యం, విద్య, ఉపాధి, గౌరవప్రదమైన జీవితం. దేశాల గొప్పతనం వాటి ఆయుధాగారాల్లో ఉండకూడదు. ఆకలి లేని సమాజాన్ని నిర్మించడంలో, పేదరికాన్ని తగ్గించడంలో, ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించడంలో ఉండాలి. ఆయుధాలు శత్రువును భయపెట్టవచ్చు. కానీ ఆకలిని జయించలేవు. మానవాళికి నిజమైన బలం ఆయుధాల్లో కాదు.. ప్రతి ఒక్కరి చేతిలో ఉండే అన్నంలో ఉంది. ఆకలిని నిర్మూలించడం దాతృత్వం కాదు.. అది ప్రభుత్వాల బాధ్యత, మానవత్వపు కనీస ధర్మం. యుద్ధాల కోసం ఖర్చు చేసే సంపదలో కొంతైనా పేదల ఆకలి తీర్చేందుకు వినియోగించినప్పుడే ప్రపంచ అభివృద్ధికి నిజమైన అర్థం చేకూరుతుంది.



డిసెంబర్ నుంచి గ్రామాల్లో అభివృద్ధి, ఉపాధి పనులకు శ్రీకారం

ప్రతి సర్పంచ్ ఆదర్శ గ్రామం కోసం కృషి చేయాలి: మంత్రి సీతక్క
ప్రతి అర్హ కుటుంబానికి జాబ్ కార్డు.. 40 మంది కూలీలకు ఒక మేట్ ఏర్పాటు

ములుగు, 23 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)





గ్రామాల సమగ్ర అభివృద్ధి, గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా డిసెంబర్ నుంచి గ్రామాల్లో అభివృద్ధి, ఉపాధి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. ప్రతి సర్పంచ్ తన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) (వీబీ- జి రామ్ జి) పథకం కింద చేపట్టాల్సిన పనుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో మంత్రి పాల్గొని దిశానిర్దేశం చేశారు. గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత లేదని, అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో ఉపాధి పనులను పెంచడంతో పాటు శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సర్పంచులు తమ పదవీకాలాన్ని గ్రామాల అభివృద్ధికి గొప్ప అవకాశంగా భావించి పనిచేయాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉపాధి పనులు కోరుకునే ప్రతి అర్హ కుటుంబానికి జాబ్ కార్డు అందేలా ఎంపీడీవోలు, సర్పంచులు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రతి ఆవాసంలోని అర్హులను గుర్తించి దరఖాస్తులు చేయించాలని ఆదేశించారు. ప్రతి 40 మంది ఉపాధి కూలీలకు ఒక మేట్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చర్యలు చేపట్టాలని, మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి నిర్మాణాలు పూర్తి చేయించాలని సూచించారు. నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జలసిరి కార్యక్రమం కింద ఊటకుంటలు, నీటికుంటలు, కట్టకుంటలు, బోర్ రీఛార్జ్ పనులతో పాటు చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, మట్టి రోడ్లు, బీటీ రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, కాలువల తవ్వకం, పాఠశాలల నిర్మాణం, ప్రహరీ గోడలు, అంగన్వాడీ భవనాలు, షెడ్ల నిర్మాణం వంటి పనులను చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో పనులు అందుబాటులో లేకపోతే సమీప గ్రామాల్లో ఉపాధి కల్పించే అవకాశాలను పరిశీలించాలని, అటవీ ప్రాంతాల్లో అనుమతించబడిన పనులను కూడా చేపట్టేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా మారుమూల తండాలు, గూడేలు, దళితవాడలు, అటవీ గ్రామాల్లో నివసించే అర్హులకు పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో సర్పంచులు స్వయంగా పరిశీలించాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఆవాసాన్ని సందర్శించి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు చేపట్టాలని, మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. జిల్లాలో కనీసం ఐదు నుంచి ఆరు గ్రామపంచాయతీలను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మంత్రి ఆకాంక్షించారు. గ్రామపంచాయతీలు అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి జాతీయ స్థాయి పురస్కారాలు అందుకునేలా కృషి చేయాలన్నారు. డిసెంబర్ నుంచి మే, జూన్ వరకు గ్రామాల్లో అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉపాధి, గ్రామాలకు అభివృద్ధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా డిసెంబర్ 1 నుంచి పనులను వేగవంతం చేయాలని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ములుగు జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన జిల్లాగా, ములుగు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు ఉండేలా చూడాలని, ప్రతి 40 మంది ఉపాధి కూలీలకు ఒక మేట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వీబీ-జీ రామ్ జీ పథకం కింద అనుమతించబడిన 375 రకాల పనులపై సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా చెక్ డ్యాముల నిర్మాణం, నీటి సంరక్షణ పనులు, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, వీబీ-జీ రామ్ జీ జాయింట్ కమిషనర్, గ్రామీణాభివృద్ధి కమిషనరేట్ హైదరాబాద్ మోరె శ్రీనివాస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్లు బైరెడ్డి భగవాన్ రెడ్డి, గుమ్మడి సోమయ్య, డీఆర్‌డీఓ చంద్రశేఖర్, డీపీఓ వెంకయ్య, గ్రామాల సర్పంచులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారా !

వారంలో ఆదివారం రోజు సూర్య భగవానునికి అంకితం చేయబడింది. ఈ రోజున సూర్య భగవానున్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిష్టగా పూజించడం వల్ల అనేక ఫలితాలు కలుగుతాయి అని చెబుతున్నారు.అదేవిధంగా ఆర్థిక సమస్యలతో బాధపడేవారు ఆదివారం రోజు కొన్ని రకాల పరిహారాలు పాటిస్తే మంచి ఫలితాలను పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఇంతకీ ఆదివారం రోజు ఏం చేయాలి ఏం చేయకూడదు అన్న విషయానికి వస్తే.. ఆదివారం రోజు ఉదయాన్నే సూర్యభగవానుడికి నీటిని సమర్పించాలట. దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. అందుకే ఉదయాన్నే స్నానం చేసిన తర్వాత సూర్యదేవునికి నీటిని సమర్పించాలని చెబుతున్నారు. అదేవిధంగా ఆదివారం రోజు మీ ప్రధాన ముఖ ద్వారం వద్ద నెయ్యి దీపాన్ని వెలిగించాలని చెబుతున్నారు. ఈ విధంగా చేయడం వల్ల సూర్య భగవానుడి అనుగ్రహంతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహం కూడా లభిస్తుందని చెబుతున్నారు. అలాగే ఆదివారం రోజు ఎక్కడికైనా పనిమీద బయటకు వెళ్ళేటప్పుడు ఎర్రచందనం తిలకాన్ని పెట్టుకోవడం వల్ల అంతా మంచే జరుగుతుందట. ఈ విధంగా చేయడం వల్ల చేపట్టిన అన్ని కార్యక్రమాలలో విజయం సాధించవచ్చు అని చెబుతున్నారు. ఆదివారం నాడు ఎరుపు రంగు దుస్తులు ధరించాలనే నియమం ఉంది. ఎందుకంటే ఈ రోజు ఎరుపు రంగు దుస్తులను ధరించడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయట. అలాగే సూర్య భగవానుడిని ప్రసన్నం చేసుకోవాలి అనుకున్న వారు ఆదివారం రోజు సూర్య దేవుడికి బెల్లం, పాలు,బియ్యం, ఎరుపు వస్త్రాలను సమర్పించాలని చెబుతున్నారు. ఆ తర్వాత వాటన్నింటినీ నిస్సహాయకులకు, అలాగే వాటి అవసరము ఉన్నవారికి దానం చేయడం వల్ల అనుకున్న పనులను నెరవేరడంతో పాటు మీ పనుల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే అవి తొలగిపోతాయని చెబుతున్నారు. వీలైతే ఆదివారం నాడు పవిత్ర నదికి వెళ్లి అందులో బెల్లం, బియ్యం కలిపి ప్రవహించే నదిలో వెయ్యాలట. ఇలా చేయడం వల్ల ఆగిపోయిన పనులన్నీ పూర్తవుతాయని చెబుతున్నారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడడం కోసం ఆదివారం రోజు సూర్య భగవానుడితో పాటుగా లక్ష్మీదేవిని ఊహించాలట. ఇద్దరు దేవుళ్ళకు సంబంధించిన మంత్రాన్ని 108 సార్లు జపించాలని, ఈ పరిహారం పాటిస్తే లక్ష్మీ అనుగ్రహంతో పాటు సూర్య భగవానుడు అనుగ్రహం కూడా కలుగుతుందని చెబుతున్నారు.



వెస్టర్న్ దుస్తులు వేసుకోవడానికి ఇబ్బందిపడుతున్నారా?

ఓ ఏజ్ వచ్చాక అమ్మాయిలంతా లోదుస్తులు ధరిస్తారు. ఇవి శరీర విసర్జనల వల్ల బయటి దుస్తులను మురికిగా లేదా పాడవకుండా ఉంచడంలో మేలు చేస్తాయి. అంతేకాకుండా శరీరాకృతిని పెంచుతాయి. చల్లని వాతావరణంలో



ఉన్నప్పుడు శరీరం వెచ్చగా ఉండేలా చేస్తాయి. అయితే ఇటీవల చాలా మంది వన్ పీస్ పొట్టి డ్రెస్సెస్ ధరించడానికి ఎక్కువగా ఇష్టపడుతున్నారు. వెస్ట్రన్ డ్రెస్సెస్ కు మంచి క్రేజ్ ఉంది. ఇవి వేసుకుంటే అమ్మాయిలు మంచి లుక్‌తో కనిపిస్తారు. పదిమందిలో అందంగా, క్యూట్‌గా మెరిసిపోతారు. కానీ కొంతమంది అమ్మాయిలు ఈ పాశ్చాత్య దుస్తులు వేసుకోవడానికి ఇబ్బంది పడుతుంటారు. ఎందుకంటే వీటి కోసం లోదుస్తుల్ని ప్రత్యేకంగా కొనాల్సి ఉంటుంది. కాగా ఎలాంటి లోదుస్తులు ధరించాలో ఇప్పుడు చూద్దాం.. లాంగ్ కామిసోల్ ఉత్తమ ఎంపిక...అమ్మాయిలు వన్ పీస్ డ్రెస్ వేసుకోవాలంటే లాంగ్ కామిసోల్ ఉత్తమ ఎంపిక. వీటిని ఫ్యాబ్రిక్ తో తయారు చేస్తారు. లాంగ్ కామిసోల్ లోదుస్తుల్ని వాడితే శరీర ఆకృతి కూడా అందంగా కనిపిస్తుంది. కాస్త పొట్టిగా ఉండేవి లేదా మోకాలు పొడవుంటే స్కర్ట్స్ ధరించినప్పుడు లోపల లాంగ్ కామిసోల్ వేసుకుంటే సౌకర్యవంతంగా ఉంటుంది. ట్యూబ్ క్రాప్ టాప్..అయితే కొన్ని రకాల దుస్తులకు కామిసోల్ వేసుకోరు కాబట్టి మీ వార్డ్ రోబ్‌లో ట్యూబ్ క్రాప్ టాప్ తప్పక ఉండాల్సిందే. పలు రకాల షర్టులకు, టాప్స్, హాఫ్ షోల్డర్ కు, స్లీవ్ సన్నగా ఉండే రకాలు ఉంటాయి. మంచి కవరేజీ ఇచ్చేందుకు ఈ ట్యూబ్ క్రాప్ టాప్ తప్పక వాడండి. నెక్ డీప్ ఉన్నా లేకున్నా ఎలాంటి ఇబ్బంది ఉండదు. కామిసోల్స్.. వెస్ట్రన్ దుస్తులు వేసుకున్నప్పుడు కామిసోల్స్ బెస్ట్ ఎంపిక అని చెప్పుకోవచ్చు. వెస్ట్రన్ టాప్స్, కుర్తాలు చాలా వరకు అయితే నెట్ డిజైన్లు లేదా లేసులతో వస్తాయి.. కాగా బ్రా ధరిస్తే అస్సలు కంఫార్ట్ గా ఉండదు. కాగా కామిసోల్స్ వాడితే సౌకర్యవంతంగా ఉంటుంది. వీటిలో న్యూడ్ రంగు క్యామిసోల్స్.. అంటే చర్మం కలర్ ఉంటాయి. అవి వేసుకుంటే లోదుస్తులు కనిపించవు. బ్రా ఆకారం కూడా కనిపించకుండా ఉంటుంది.

వాస్తు ప్రకారం ఉసిరి చెట్టును ఏ దిశలో నాటాలి?

హిందువులు ఎన్నో రకాల మొక్కలను దేవతలుగా భావించి పూజలు చేస్తూ ఉంటారు. అటువంటి వాటిలో జిల్లేడు,రావి,వేప మొక్కలతో పాటు ఇంకా చాలా మొక్కలు కూడా ఉన్నాయి.వాటిలో ఉసిరి చెట్టు కూడా ఒకటి. ముఖ్యంగా కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేకంగా పూజలు చేస్తూ ఉంటారు. అలాగే ఉసిరికాయల్లో ప్రత్యేకంగా దీపాలను కూడా వెలిగిస్తూ ఉంటారు. ఉసిరి చెట్టు కూడా మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. అలాంటి మంచి ప్రయోజనాలు కలిగిన ఉసిరి చెట్టును ఇంట్లో ఒక దిశలో నాటితే అంతా మంచే జరుగుతుందని పండితులు చెబుతున్నారు. మరి ఏ దిశలో నాటాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉసిరి చెట్టును విష్ణుమూర్తి స్వరూపంగా భావిస్తారు. అందుకే ఈ చెట్టును, దీని కాయను విష్ణువుకు ఇష్టమైనదిగా భావిస్తారు. కార్తీక మాసంలో శుక్ల పక్షం తొమ్మిదవ రోజును ఉసిరి నవమి అని కూడా అంటారు. ఈ రోజు విష్ణు మూర్తిని, లక్ష్మీ దేవిని, ఉసిరి చెట్టును ఖచ్చితంగా పూజిస్తారు. అంతేకాదు ఈ రోజు మీరు ఉసిరి చెట్టు నీడలో కూర్చుని అన్నం తింటే మీకున్న ఎన్నో రోగాల నుంచి ఉపశమనం లభిస్తుందని నమ్ముతారు. అలాగే వ్యక్తులు చేసిన పాపాలన్నీ కూడా నశిస్తాయని నమ్ముతారు. ఇకపోతే వాస్తు ప్రకారం ఉసిరి మొక్కను ఏ దిశలో నాటాలి అన్న విషయానికి వస్తే.. ఇంటికి ఉత్తరం లేదా తూర్పు దిశలో ఉసిరి చెట్టును నాటాలట. ఈ దిశలో ఉన్న ఉసిరి చెట్టును చాలా పవిత్రంగా భావిస్తారు. అలాగే ఇది ఇంటికి మంచిది అని చెబుతున్నారు. అలాగే ఉసిరి చెట్టును క్రమం తప్పకుండా పూజించడం వల్ల ఇంట్లో దేవతలు, దేవుళ్లు ఉంటారట. ఉసిరి చెట్టును ఇంట్లో నాటడం వల్ల క్రమం తప్పకుండా ఆ చెట్టుకు నీరు పోసి పూజలు చేయడం వల్ల కుటుంబంలో సంతోషం శ్రేయస్సు ఉంటాయని చెబుతున్నారు. అలాగే ఇంట్లో నెగటివ్ ఎనర్జీ తొలగిపోయి ఇంట్లోకి సంపద మార్గం వస్తుందని చెబుతున్నారు.



జీతం కాదు జీవితం ముఖ్యం



ఎంత ఎక్కువ సంపాదిస్తే సొసైటీలో అంత రెస్పెక్ట్. బంధువులు, స్నేహితుల దగ్గర గొప్ప. అందరికీ బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బు మాత్రమే ఇంపార్టెంట్ కానీ సదరు ఉద్యోగి అనుభవించే ఒత్తిడి గురించి పట్టించుకునే ఛాన్సే లేదు. కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ అందరు కూడా శాలరీ ఎంత అనే అడుగుతారు తప్ప సంతోషంగా ఉన్నావా అని అడిగేనాథులే ఉండరు. ఉద్యోగులు కూడా ఎంత స్ట్రెస్ అనుభవించినా.. ఇంట్లో, సొసైటీలో పరపతి, పరువు అంటూ మానసికంగా స్ట్రగుల్ అవుతూనే ఉంటారు. వర్క్ ప్లేస్ లో తలకు మించిన భారం మోస్తూ మానసికంగా కుమిలిపోతుంటారు. అయితే ఈ పరిస్థితిలో మార్పు వస్తున్నట్లు కనిపిస్తుందని అంటున్నారు నిపుణులు. యూత్ జీతం కన్నా జీవితమే ముఖ్యమనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నారు. బ్యాంక్ బ్యాలెన్స్ పెంచేసుకోవడం కన్నా ఆరోగ్యం విషయంలో బాగుండటమే బెటర్ అనుకుంటున్నారు. అందుకే నెలకు పది లక్షలు ఇచ్చి భుజాల మీద మోయలేని భారాన్ని అందించే జాబ్స్ కన్నా స్వేచ్ఛగా తమ లైఫ్ ను తమకు నచ్చినట్లుగా అనుభవించే ఉద్యోగలకే ఓటు వేస్తున్నారు. జీతం తక్కువైనా పర్లేదు వ్యక్తిగత జీవితం కంపెనీకి హ్యాండ్ ఓవర్ చేసేందుకు సిద్ధంగా లేమని చెప్తున్నారు. దాదాపు 75% మంది భారతీయ యువకులు ఇదే సిద్ధాంతాన్ని ఫాలో అవుతున్నట్లు నివేదికలు చెప్తున్నాయి. నేటి భారత యువత ఈ విధంగా కెరీర్ టార్గెట్స్ రీడిఫైన్ చేస్తున్నాయని అంటున్నాయి.అధిక జీతం ఇచ్చే కంపెనీలు ఉద్యోగులను ఎక్కువ పనిగంటలకు డిమాండ్ చేస్తున్నాయి. అంటే మనీ విషయంలో మహాగొప్పగా ఉన్న డిమాండింగ్ వర్కింగ్ హవర్స్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అందుకే హైయెస్ట్ శాలరీల కన్నా వర్క్ - లైఫ్ బ్యాలెన్స్ కే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. డబ్బు ప్రతీది ఇవ్వలేదని గుర్తిస్తూ.. అనువైన పని వాతావరణం, వ్యక్తిగత సమయం, శ్రేయస్సును విలువైనదిగా భావిస్తున్నారు. జీతం మాత్రమే తమ విజయం కాదని.. అంతకు మించిన జీవితమే అసలైన సక్సెస్ అనే నిర్ణయానికి కట్టుబడి ఉంటున్నారు. ఈ మార్పు పరిపక్వ శ్రామిక శక్తిని సూచిస్తుంది. కంపెనీలు తమ ఉద్యోగుల మారుతున్న ఆలోచనకు అనుగుణంగా మారాల్సిన అవసరాన్ని ఎత్తి చూపుతుంది. లింక్డ్‌ఇన్ సర్వే ప్రకారం, 75% భారతీయ యువత జీతం కంటే పని-జీవిత సమతుల్యతకు ప్రాధాన్యతనిస్తూ.. ఈ ట్రెండ్ కొనసాగిస్తున్నారని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా 60% మంది నిపుణులు ఎక్కువ గంటల కారణంగా బర్న్‌అవుట్‌ను అనుభవిస్తున్నారని.. అందువల్లే ఈ మార్పు మొదలైందని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. ఈ ధోరణి పరిపక్వత చెందుతున్న శ్రామిక శక్తిని సూచిస్తుంది, విజయం సంపూర్ణమైనదని గుర్తిస్తుంది. ఉద్యోగి శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తూ కంపెనీలు ఈ మార్పుకు ప్రతిస్పందించాలని అంటున్నారు నిపుణులు. యువత విజయాన్ని పునర్నిర్వచించడాన్ని కొనసాగిస్తున్నందునా.. భారతదేశ శ్రామిక శక్తి మరింత సమతుల్యంగా, ఉత్పాదకతతో, సంతృప్తికరంగా మారుతుంది. కాబట్టి సౌకర్యవంతమైన పని ఏర్పాట్లను అవలంబించే, శ్రేయస్సు సంస్కృతిని పెంపొందించే, వ్యక్తిగత వృద్ధిని ప్రోత్సహించే కంపెనీలు మాత్రమే అత్యుత్తమ ప్రతిభను పొందగలవు. నిలుపుకోగలవు. కాబట్టి ఇప్పటికైనా కంపెనీలు జాగ్రత్త పడాలి. వర్క్ ఎన్విరాన్మెంట్, ఎంప్లాయీస్ వెల్నెస్ పై దృష్టిపెట్టాలి.

మార్స్‌పై మంచుకింద జీవం ఉనికి!



అంతరిక్షం గురించి మనకు ఇప్పటికే అనేక విషయాలు తెలిసినప్పటికీ ఇంకా తెలియనివి కూడా చాలానే ఉంటాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ అన్వేషణలో భాగంగానే నిరంతర పరిశోధనలు కొనసాగిస్తున్నారు. వివిధ గ్రహాల ఉనికి, స్వభావం, వాటిపై జీవలజాలం వంటి అంశాలపై ఇప్పటికే ఓ అవగాహన ఉంది. కాకపోతే భూమిపై తప్ప మిగతా గ్రహాల్లో జీవం ఉన్నట్లు ఇప్పటి వరకైతే ఎలాంటి ఆధారాలు లభించలేదు. కాకపోతే అంగారక గ్రహంపై ఒకప్పుడు జీవజాలం ఉండి ఉండి ఉండవచ్చునని, కాలక్రమంలో అది అంతరించిపోయి ఉండవచ్చునని కొందరు శాస్త్రవేత్తలు భావిస్తుంటారు. ఈ విషయాన్ని కనుగొనేందుకు పరిశోధకులు కూడా ఎన్నో ఏండ్ల నుంచి ప్రయత్నిస్తున్నారు. రీసెంట్ స్టడీలో భాగంగా నాసాకు చెందిన కొంతరు శాస్త్రవేత్తలు మరోసారి కంప్యూటర్ మోడలింగ్ టెక్నాలజీ ద్వారా మార్స్‌పై పరిస్థితిని గమనించారు. కాగా ఇక్కడ గడ్డ కట్టిన మంచు లోపలికి సూర్యకిరణాలు ప్రసరిస్తున్నాయని, కాబట్టి ఈ మంచు ఫలకాల కింద నీరు, అందులో ఆల్గే, ఫంగీ, మైక్రోస్కోపిక్, సియానో బ్యాక్టీరియా వంటివి డెవలప్ అయి ఉండవచ్చునని వారు అంచనాకు వచ్చారు. అలాగే అంగారకుడిపై గల మంచు ఫలకాల్లో రెండు రకాలవి ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెప్తున్నారు. అందులో ఒక రకం ఘనీభవించిన నీటివల్ల ఏర్పడినవి కాగా, రెండవ రకం గడ్డకట్టిన కార్బన్ డై ఆక్సైడ్‌తో నిండి ఉన్నట్లు పేర్కొంటున్నారు. అలా మంచు గడ్డకట్టిన కాలంలో అందులోని దుమ్ము, ఇతర పదార్థాలు కూడా ఘనీభవించి ఉంటాయని, అందుకే మార్స్‌పై గల మంచు సూర్య కిరణాలను ఈజీగా గ్రహిస్తోందని సైంటిస్టులు అంటున్నారు. దీనినిబట్టి అంగారకుడి ఉపరితలం నుంచి మంచు ఫలకాల కింద దాదాపు 9 అడుగుల లోతులో నీటి ప్రవాహం ఉండవచ్చునని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. తాజా అధ్యయనం కూడా అంగారకుడిపై మంచు ఫలకాల కింద నీరు, అందులో సూక్ష్మజీవులు ఉండవచ్చునని ప్రతిపాదించగా దీనిపై అమెరికా స్పేస్ ఏజెన్సీ(నాసా) వివరణ ఇచ్చింది. ఏంటంటే.. మార్స్‌పై జీవం ఉనికికి సంబంధించిన ప్రతిపాదనలే తప్ప కచ్చితమైన ఆధారలేవీ ఇంకా లభించలేదని పేర్కొన్నది.

లవరే కదా అని అలాంటి మెసేజ్‌లు చేస్తే..!



ఒకప్పుడు ప్రేమంటే.. ఏ కాలేజీలోనో, బస్టాపులోనో, సుదీర్ఘ పరిచయం తర్వాతో పుట్టేదని చెప్తారు. కానీ ఇప్పుడంత రిస్క్ అవసరం లేదు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లోనూ ప్రేమలు చిగురిస్తున్నాయ్. హాయ్.. హలో మాటలతో ప్రారంభమైన పరిచయాలు కాస్త.. లవ్ ప్రపోజల్స్ దాకా వెళ్తున్నాయ్.. ఇదంతా పక్కన పెడితే సాధారణంగా ప్రేమికులు డైలీ మెసేజ్‌లు చేసుకోవడం ఈ రోజుల్లో చాలా కామన్. అయితే కొన్ని సందర్భాల్లో ఈ మెసేజ్‌లే వారిలో ప్రేమ వైఫల్యాలనికి లేదా బ్రేకప్‌లకు కారణం అవుతున్నాయని నిపుణులు అంటున్నారు. అలాంటి విషయాలేమిటి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచిస్తున్నారు. కారణాలేమైనా ప్రస్తుతం చాలా మంది లవర్స్ కాల్ చేసి మాట్లాడుకోవడం కంటే.. ఛాటింగ్‌లకే ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నారు. ప్రేమికుల్లో సహజంగానే ఒక విధమైన భావోద్వేగ సంబంధం ఉంటుంది. ఒకరి గురించి ఒకరు తెలుసుకోవాలనే తపన కనిపిస్తుంది. ఇక్కడే కొందరు పొరపాట్లు చేస్తున్నారు. అవతలి వ్యక్తిపై అతి ప్రేమ లేదా ఇంకేదో తెలుసుకోవాలన్న తపన కాస్త వ్యసనంగా మారుతోంది. ఛాటింగ్ చేస్తున్నప్పుడు అవతలి వ్యక్తిని ఏం అడగాలో, ఏ విషయాలు వారిని హర్ట్ చేస్తాయో అని కూడా ఆలోచించకుండా రక్కుమని ఓ మెసేజ్ పెట్టేయడం చేస్తుంటారు. కానీ ఇదే కొందరి విషయంలో మనస్పర్థలకు, బ్రేకప్‌లకు దారితీస్తోంది. కాబట్టి మీరు చేసే మెసేజ్ మీ లవర్ మనో భావాలు దెబ్బతినకుండా చూసుకోవాలంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు మీరు మెసేజ్ చేస్తారు. అవతలి వ్యక్తి నుంచి వెంటనే రిప్లై రాకపోతే ఏవైనా కారణాలు ఉండవచ్చు. కానీ ఇది అర్థం చేసుకోకుండా క్షణికావేశానికి లోనవుతారు. తర్వాత అనుమానించడం మొదలు పెడతారు. 'ఎందుకు రిప్లయ్ ఇవ్వలేదు?, ఏం చేస్తున్నావ్..? నాకంటే ముఖ్యమైన పనా?' అంటూ పదే పదే ప్రశ్నలతో విసుగెత్తిస్తారు. ఈ ధోరణివల్ల అవతలి వ్యక్తి భరించలేక బ్రేకప్ చెప్పేస్తున్న సంఘటనలో ఈ రోజుల్లో చాలానే జరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. కాబట్టి అనవసర తాపత్రయాలు, ఆందోళనలు, అనుమానాల విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు. ప్రేమికులు ఛాటింగ్ సందర్భంగా తమ ఫీలింగ్స్, ఆలోచనలు వ్యక్తీరించేందుకు ఎమోజీలు పంపుతుంటారు. మీరు అదే చేస్తుంటే గనుక జాగ్రత్త. ఎందుకంటే మీ ప్రియురాలు లేదా ప్రియుడి మనస్సును హర్ట్ చేసేవి ఉంటే గనుక వెంటనే అవతలి వ్యక్తి బ్రేకప్ నిర్ణయం తీసుకోవడం ఈ రోజుల్లో పెద్ద విషయం కాదు. కాబట్టి ఎదుటి వారి మనోభావాలను పట్టించుకోకుండా అపార్థాలు, పెడర్థాలకు దారితీసే ఎమోజీలు పంపితే చిక్కుల్లో పడతారు. మొత్తానికి ఇద్దరికీ నచ్చే బెస్ట్ అండ్ స్వీట్ కమ్యూనికేషన్ ఉండాలి తప్ప ఛాటింగ్‌లోనూ మీ వన్‌సైడ్ నియంతృత్వాన్ని ప్రదర్శిస్తే అవతలి వ్యక్తి నుంచి 'బ్రేకప్' అనే రిప్లయే వస్తుంది మరి!

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

మండపేట మున్సిపల్ చైర్మన్‌గా వేగుళ్ల అజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం





వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ కోటిపల్లి శ్రావణి ఎన్నిక

మండపేట, 23 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

మండపేట మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా వేగుళ్ల అజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా 24వ వార్డు బీజేపీ కౌన్సిలర్ కోటిపల్లి శ్రావణి ఎన్నికయ్యారు. సోమవారం ఉదయం మండపేట మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ వేగుళ్ల అజయ్ కుమార్ (1వ వార్డు)తో పాటు 37 మంది వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు (ఏ.డీ.) ఎం. సునీల్ వినయ్ నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులతో చట్ట నిబంధనల ప్రకారం పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్‌గా వేగుళ్ల అజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. తదుపరి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించగా, 24వ వార్డు బీజేపీ కౌన్సిలర్ కోటిపల్లి శ్రావణి వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఆమె పేరును 11వ వార్డు టీడీపీ కౌన్సిలర్ కొవ్వాడ అప్పనబాబు ప్రతిపాదించగా, 36వ వార్డు జనసేన కౌన్సిలర్ నామాల చంద్రరావు బలపరిచారు. ప్రమాణ స్వీకార కార్యక్రమ నిర్వహణలో మున్సిపల్ కమిషనర్ కె.వి. రంగారావు సహాయ సహకారాలు అందించారు. కార్యక్రమంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, నూతన కౌన్సిల్ సభ్యులు, మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

కేయూ 24వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డికి ఆహ్వానం



హన్మకొండ, 23 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయం 24వ స్నాతకోత్సవం ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో, స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డిని విశ్వవిద్యాలయ అధికారులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల, ఓఎస్డీ ఆచార్య బి. వెంకట రామిరెడ్డి కలిసి డాక్టర్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని స్నాతకోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం స్నాతకోత్సవ నిర్వహణకు సంబంధించిన కార్యక్రమ వివరాలు, వేదుకల ఏర్పాట్లు, విశ్వవిద్యాలయం తరఫున చేపట్టనున్న కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. ఈ నెల 28న నిర్వహించనున్న 24వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేయాలని కోరారు.

శ్రీచైతన్య కళాశాలలో కార్తీక్ అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరపాలి

తెలంగాణ చైల్డ్ రైట్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన డాక్టర్ రామ్ నరసింహ గౌడ్



హైదరాబాద్, 23 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బొంగుళూరు గ్రామంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల హాస్టల్‌లో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న షేరిగూడ కార్తీక్ అనుమానాస్పద మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. సొసైటీ ఫర్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ (ఎస్.సి.ఆర్.పి.డి) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వీరమళ్ల రామ్ నరసింహ గౌడ్ ఈ మేరకు తెలంగాణ స్టేట్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ కమిషన్ కార్యాలయంలో సభ్యురాలు మరిపల్లి చందనకు ఫిర్యాదు అందజేశారు. కార్తీక్ మృతి ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, మృతికి గల కారణాలను వెలుగులోకి తీసుకురావాలని ఫిర్యాదులో కోరారు. అలాగే కళాశాల యాజమాన్యం, సంబంధిత సిబ్బంది బాధ్యతలపై విచారణ జరిపి, నిర్లక్ష్యం లేదా ఇతర కారణాలు ఉన్నట్లు తేలితే జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం--2015 (జేజే యాక్ట్) ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భద్రత, హాస్టళ్లలో వారి రక్షణ, విద్యాసంస్థల బాధ్యతలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ రామ్ నరసింహ గౌడ్ కోరారు. కార్తీక్ మృతి ఘటనలో వాస్తవాలను నిష్పక్షపాతంగా వెలికితీసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా బాండ్ల పరిశీలన..





నిర్ణీత తేదీల్లో హాజరుకావాలి: వరంగల్ సీపీ ఎన్.శ్వేత

ఈ నెల 25 నుంచి 2027 ఏప్రిల్ 12 వరకు పరిశీలన ప్రక్రియ..

ఆరు జిల్లాల బాధితులకు మండలాల వారీగా తేదీల కేటాయింపు

వరంగల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని రాణి రుద్రమదేవి హాల్‌లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు

వరంగల్, 23 నవంబర్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బాండ్ల పరిశీలన ప్రక్రియ ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానుందని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ తెలిపారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, బాండ్ల పరిశీలన ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా వరంగల్ కేంద్రం పరిధిలోని వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, ములుగు జిల్లాలకు చెందిన అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలన వరంగల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని రాణి రుద్రమదేవి హాల్‌లో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పరిశీలన ప్రక్రియ 2026 నవంబర్ 25 నుంచి 2027 ఏప్రిల్ 12 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. బాధితులు తమ ఒరిజినల్ అగ్రిగోల్డ్ బాండ్లు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు లేదా పాస్‌బుక్‌తో పాటు సంబంధిత ఇతర పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. బాధితులు అందుబాటులో లేని పరిస్థితుల్లో వారి కుటుంబ సభ్యులు, నామినీలు లేదా చట్టబద్ధ వారసులు సంబంధిత పత్రాలతో హాజరుకావచ్చని తెలిపారు. ముఖ్యంగా బాధితులు తమ మండలానికి కేటాయించిన తేదీల్లోనే పరిశీలన కేంద్రానికి హాజరుకావాలని, తద్వారా రద్దీ, అసౌకర్యం లేకుండా ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని చెప్పారు. బాధితుల పరిస్థితిని బట్టి ఐదు రకాలుగా పత్రాల సమర్పణకు సీఐడీ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. డిపాజిటర్ జీవించి ఉంటే ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ తీసుకురావాలి. పాస్‌బుక్‌లో ఖాతాదారుడి పేరు, ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్సీ కోడ్ స్పష్టంగా ఉండాలి. డిపాజిటర్ మరణించి, నామినీ జీవించి ఉంటే నామినీ సంతకం చేసిన బాండ్ కలర్ జిరాక్స్, డిపాజిటర్ మరణ ధ్రువీకరణ పత్రం, నామినీ ఆధార్, పాన్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, నామినీ బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ తీసుకురావాలి. డిపాజిటర్, నామినీ ఇద్దరూ మరణించి ఉంటే అసలు బాండ్, చట్టబద్ధ వారసుడు లేదా కుటుంబ సభ్యుడు సంతకం చేసిన బాండ్ కలర్ జిరాక్స్, ఇద్దరి మరణ ధ్రువీకరణ పత్రాలు, వారసుడి ఆధార్, పాన్ కార్డులు, రేషన్ కార్డు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం లేదా చట్టబద్ధ వారసత్వ ధ్రువీకరణ పత్రం, వారసుడి బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ తీసుకురావాలి. ఈ కేటగిరీలో ఆధార్, పాన్, మరణ ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్స్ కూడా పరిశీలన కోసం చూపించాల్సి ఉంటుంది. డిపాజిటర్ జీవించి ఉండి కేంద్రానికి రాలేని పరిస్థితిలో డిపాజిటర్ అసలు బాండ్, సంతకం చేసిన బాండ్ కలర్ జిరాక్స్, ఆధార్, పాన్, బ్యాంకు పాస్‌బుక్, ఫొటో జిరాక్స్‌తో పాటు ఒరిజినల్స్ చూపించాలి. కేంద్రానికి వచ్చే కుటుంబ సభ్యుడి ఆధార్ లేదా గుర్తింపు కార్డు, డిపాజిటర్‌తో కుటుంబ సంబంధాన్ని నిరూపించే పత్రం, రేషన్ కార్డు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, డిపాజిటర్ నుంచి అధికారిక అనుమతి పత్రం (ఆథరైజేషన్ లెటర్) తప్పనిసరిగా తీసుకురావాలి. ఏజెంట్ల ద్వారా బాండ్ల సమర్పణ జరిగితే ప్రతి బాండ్ ఒరిజినల్ పేపర్‌ను పరిశీలనకు చూపించడంతో పాటు ప్రతి బాండ్‌కు సంబంధించిన కలర్ జిరాక్స్ సమర్పించాలి. బాండ్ గుర్తింపు సంఖ్యలను విడివిడిగా నమోదు చేయాలి. ఏజెంట్ ఆధార్, పాన్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్, పాస్‌పోర్టు సైజు ఫొటో, మొబైల్ నంబర్, ఏజెంట్ కోడ్ తప్పనిసరిగా పేర్కొనాలి. సమర్పించిన బాండ్ల సంఖ్యను లెక్కించి రికార్డుల్లో నమోదు చేస్తారు. ప్రతి బాధితుడు ఒరిజినల్ బాండ్‌తో పాటు ఫొటో, పాన్ కార్డు వెంట తీసుకురావాలని, సెల్ నంబర్ వివరాలు, బ్యాంకు ఖాతాకు అనుసంధానమైన మొబైల్ నంబర్, తెలిసి ఉంటే ఏజెంట్ ఫోన్ నంబర్ వివరాలను కూడా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ బాధితులందరూ తమ మండలానికి కేటాయించిన తేదీలను ముందుగానే తెలుసుకొని, అవసరమైన అన్ని ఒరిజినల్ పత్రాలతో నిర్ణీత సమయానికి పరిశీలన కేంద్రానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం ఇన్స్పెక్టర్ ఈ.హరికృష్ణను 87126-85137 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.



పోలీస్ స్టేషన్--ఎంపీడీఓ కార్యాలయాల మధ్య చెత్తకుప్పలు..

హాసన్‌పర్తిలో పారిశుధ్యం గాలికి!

హాసన్‌పర్తి, 23 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

హాసన్‌పర్తి మండల కేంద్రంలో పారిశుధ్య సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. ప్రధాన రహదారి పక్కనే, పోలీస్ స్టేషన్--ఎంపీడీఓ కార్యాలయాల మధ్య చెత్తకుప్పలు పేరుకుపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. ముఖ్యంగా హాసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే మార్గంలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్న రోజే ఈ పరిస్థితి నెలకొనడం అధికారుల పారిశుధ్య నిర్వహణపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోంది. మండల కేంద్రంలోని కీలక ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలోనే ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు, ఇతర చెత్తాచెదారం పెద్దఎత్తున పేరుకుపోయి ఉండటంతో ఆ ప్రాంతం దుర్భరంగా మారింది. నిత్యం ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించే ప్రధాన రహదారి పక్కనే చెత్తకుప్పలు దర్శనమిస్తుండటం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన సంబంధిత సిబ్బంది పట్టించుకోకపోవడంతో రోజురోజుకు వ్యర్థాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా హాసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలోనే చెత్త పేరుకుపోవడంతో వైద్య సేవల కోసం వచ్చే రోగులు, వృద్ధులు, చిన్నారులు, వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరోగ్య కేంద్రానికి వెళ్లే మార్గం పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అక్కడే చెత్తకుప్పలు పేరుకుపోవడం ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించడమే కాకుండా దోమలు, ఈగలు పెరిగే అవకాశం ఉందని, వర్షాలు కురిసినప్పుడు చెత్త నుంచి వచ్చే వ్యర్థాలు రహదారిపైకి చేరి మరింత అపరిశుభ్రతకు కారణమవుతాయని ప్రజలు పేర్కొంటున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మండల కేంద్రంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్న సమయంలోనే పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయాల మధ్య ఈ పరిస్థితి నెలకొనడం గమనార్హం. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లోనే పారిశుధ్య సమస్య కొనసాగుతుండటం అధికారుల పర్యవేక్షణ తీరుపై విమర్శలకు దారితీస్తోంది. తక్షణమే చెత్తకుప్పలను తొలగించి, ఈ ప్రాంతంలో నిరంతర పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, చెత్త సేకరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి హాసన్‌పర్తి మండల కేంద్రంలోని ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా మార్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



లొంగిపోయిన మావోయిస్టులకు రూ.5.59 కోట్ల పునరావాస సాయం పంపిణీ





డీజీపీ సీవీ ఆనంద్

హైద్రాబాద్, 23 నవంబరు 2026(జై భీమ్ న్యూస్)

జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టులకు గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. లొంగిపోయిన వారికి ఆర్థిక సాయం, ఆరోగ్య భద్రత, నివాస వసతి, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సాధారణ జీవితం గడిపేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. సోమవారం డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 214 మంది లొంగిపోయిన మావోయిస్టులకు రూ.5 కోట్ల 59 లక్షల 50 వేల నగదు రివార్డులు, పునరావాస ఆర్థిక సాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ.. ఆపరేషన్ కగార్ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో భద్రతా బలగాలు చేపట్టిన చర్యలతో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు మొత్తం 824 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. వీరిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 754 మంది, తెలంగాణకు చెందిన 59 మంది, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తొమ్మిది మంది, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారని వివరించారు. లొంగిపోయిన వారికి తక్షణ అవసరాల కోసం ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున తాత్కాలిక ఆర్థిక సాయం అందించామని, ప్రభుత్వ రివార్డులకు అనుగుణంగా మిగిలిన ఆర్థిక సాయాన్ని దశలవారీగా అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 755 మందికి రూ.22,31,85,000 నగదు రివార్డులు మంజూరు కాగా, వివిధ దశల్లో అందించిన సాయంతో కలిపి జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టులకు మొత్తం రూ.17 కోట్ల 68 లక్షల 35 వేల నగదు పంపిణీ చేసినట్లు వివరించారు. ఆధార్ కార్డులు లేకపోవడంతో పలువురికి బ్యాంకు ఖాతాలు తెరవడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సమస్య పరిష్కారానికి తెలంగాణ ఎస్ఐబీ అధికారులు ఛత్తీస్‌గఢ్ పోలీసులతో సమన్వయం చేసుకుని బ్యాంకు ఖాతాల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. లొంగిపోయిన వారికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు 59 ఆరోగ్య రక్షణ కార్డులు అందించామని, ఉచిత వైద్య చికిత్సతోపాటు నిమ్స్, వారి ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నివాస వసతి కింద తెలంగాణకు చెందిన పది మందికి ఇళ్లు మంజూరు పూర్తికాగా, మరో 49 మందికి ఇళ్లు కల్పించనున్నట్లు చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న కొంతమంది లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస సాయం అందించడంలో జాప్యం జరిగిందని, ఎస్ఐబీ అధికారులు నేరుగా వారి వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. అడవుల్లో జీవించిన వారికి సాధారణ జనజీవనంపై అవగాహన కల్పించడంతోపాటు వారి అభిరుచులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని డీజీపీ తెలిపారు. కార్పెంటర్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్ వంటి వృత్తుల్లో నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ఆటోలు, ట్రాక్టర్లు నడిపేందుకు డ్రైవింగ్ శిక్షణ కూడా కల్పిస్తామన్నారు. జిల్లాల ఎస్పీలు, పోలీసు కమిషనర్లు వ్యక్తిగతంగా లొంగిపోయిన వారితో సంప్రదింపులు జరుపుతూ వారు తిరిగి తప్పుడు మార్గంలో వెళ్లకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం కల్పించిన హక్కులు, పరిమితులకు లోబడి రాజకీయ, ప్రజా కార్యకలాపాల్లో పాల్గొనవచ్చని స్పష్టం చేశారు. అయితే మావోయిస్టు సిద్ధాంతాల ప్రచారాన్ని ప్రభుత్వం సహించబోదని హెచ్చరించారు. మావోయిస్టుల నుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ--ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రగుట్ట ప్రాంతంలో మొత్తం తొమ్మిది ఆయుధాల డంపులను గుర్తించగా, వాటిలో 252 తుపాకులు, 359 బీజీఎల్ సెల్స్, నాలుగు ఎల్ఎంజీలు, 48 ఏకే-47 తుపాకులు లభించాయని తెలిపారు. కర్రెగుట్ట ప్రాంతంలో భారీగా పేలుడు పదార్థాలు, ల్యాండ్‌మైన్‌లు ఉన్నాయని, సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ డీఆర్‌జీ బలగాల సమన్వయంతో వాటిని జాగ్రత్తగా వెలికితీసి నిర్వీర్యం చేసే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఆ ప్రాంతంలో పర్యాటకులకు అనుమతి లేదని, ల్యాండ్‌మైన్‌ల తొలగింపు పూర్తయిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇంకా ముగ్గురు కీలక మావోయిస్టు నేతలు లొంగిపోవాల్సి ఉందని డీజీపీ తెలిపారు. కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితోపాటు మరో ఇద్దరు లొంగిపోయి సాధారణ జీవితం గడపాలని కోరారు. లొంగిపోయిన వారు తిరిగి మావోయిస్టు కార్యకలాపాల వైపు వెళ్లకుండా నిరంతర నిఘా, సంప్రదింపులు, పర్యవేక్షణ కొనసాగిస్తామని వెల్లడించారు. గతంలో ఈ ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రుల గురించి కూడా తెలియని పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్పు వస్తోందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పది రాష్ట్రాల్లో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాయని వివరించారు. గ్రేహౌండ్స్ సిబ్బందిని అవసరాలకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించి, కొంతమందిని టీ-మార్స్, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ వంటి విభాగాలకు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అందిస్తున్న ఆర్థిక సాయం, పునరావాస సదుపాయాలను సద్వినియోగం చేసుకుని లొంగిపోయిన వారంతా చట్టబద్ధమైన జీవితం గడపాలని డీజీపీ ఆకాంక్షించారు. జనజీవన స్రవంతిలో కలిసిన వారికి గౌరవప్రదమైన జీవితం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రా!

నాయిని రాజేందర్‌రెడ్డికి దాస్యం వినయ్‌భాస్కర్ సవాల్..
కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నేతల ధ్వజం
కాళోజీ కళాక్షేత్రాన్ని కుడా కార్యాలయంగా మార్చడంపై అభ్యంతరం..
వారం రోజుల్లో సామగ్రి తొలగించకుంటే ధర్నా హెచ్చరిక
బహిరంగ చర్చకు సిద్ధమన్న నన్నపునేని నరేందర్..
మాస్టర్ ప్లాన్ బీఆర్ఎస్ హయాంలోనే రూపకల్పన
మర్రి యాదవరెడ్డి



హనుమకొండ, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)

రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు మాని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. నాయిని రాజేందర్‌రెడ్డి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్‌పై విమర్శలు చేయడం మానుకొని అభివృద్ధి, ఎన్నికల హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాను ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని, అవసరమైతే బీఆర్ఎస్ మరో అభ్యర్థిని బరిలోకి దింపుతుందని ప్రకటించారు. వరంగల్‌లో ప్రస్తుత ప్రభుత్వం చిన్నచిన్న పనులకు శంకుస్థాపనలు చేస్తూ అభివృద్ధి ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. గతంలో తాను చేపట్టిన రహదారులు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, కమ్యూనిటీ హాళ్లు, ఇతర అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ సినిమా డైలాగులతో రాజకీయాలు చేయలేరని, ప్రజా సమస్యలపై అవగాహనతో మాట్లాడాలని సూచించారు. కాళోజీ కళాక్షేత్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వమే నిర్మించిందని, ప్రస్తుత ప్రభుత్వం రంగులు వేసి తన ఘనతగా ప్రచారం చేసుకుంటోందని ఆరోపించారు. ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఔట్‌సోర్సింగ్ వైద్యులు, పెన్షనర్లు, దళితబంధు లబ్ధిదారులకు ఇచ్చిన హామీలపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. అంబేద్కర్, హనుమకొండ చౌరస్తాలో చర్చకు రావాలని ప్రత్యర్థి నాయకులకు సవాల్ విసిరారు.కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగర మాస్టర్ ప్లాన్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రూపొందించామని తెలిపారు. రెండేళ్లపాటు వివిధ రంగాల ప్రతినిధుల అభిప్రాయాలు సేకరించి ప్రణాళిక సిద్ధం చేశామని, ఎన్నికల కోడ్ కారణంగా అప్పట్లో విడుదల చేయలేకపోయామని వివరించారు. కాళోజీ కళాక్షేత్రాన్ని కవులు, కళాకారులు, రచయితల కార్యక్రమాలకే వినియోగించాలని, కుడా కార్యాలయాన్ని అక్కడ ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో కార్యాలయ సామగ్రిని తొలగించకపోతే కవులు, కళాకారులు, కాళోజీ ఫౌండేషన్‌తో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ పార్టీ మారిన నాయకులు విలువల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ బీఫారం, నిధులు తీసుకొని పార్టీలు మారిన నాయకులు బీఆర్ఎస్ నేతలను విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. కడియం కావ్య, కడియం శ్రీహరిల రాజకీయ వ్యవహారశైలిపై విమర్శలు గుప్పించారు. మహిళా సాధికారత గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీకి జరుగుతున్న అన్యాయంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సమావేశంలో మాజీ చైర్మన్లు డా. వాసుదేవరెడ్డి, సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, సుధీర్ కుమార్, రైతు సమన్వయ సమితి మాజీ బాధ్యులు ఎల్లావుల లలిత యాదవ్, నాయకులు పులి రజినీకాంత్, రామ్మూర్తి, వెంకన్న, అనిల్ కుమార్, వినీల్ రావు, రాజు యాదవ్, శ్రీధర్, సారిక తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం సహించేది లేదు!

మార్చి నాటికి వంద శాతం లక్ష్యం సాధించాలి
పక్షం రోజులకోసారి నిర్దిష్ట టార్గెట్..
రోజువారీగా అధికారుల పనితీరుపై నిఘా
జీడబ్ల్యూఎంసీ అధికారులకు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశం

హనుమకొండ, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్):

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నుల వసూళ్లను వేగవంతం చేసి, వచ్చే మార్చి నాటికి వంద శాతం వార్షిక లక్ష్యాన్ని సాధించాలని జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లలో నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రతి పక్షం రోజులకు ఒకసారి టార్గెట్ నిర్దేశించుకొని రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్‌లో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్నతో కలిసి ఉప కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్ఐలు, ఏఆర్ఐలు, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారుల సమన్వయంతో వసూళ్లను పెంచాలని సూచించారు. ఆస్తి పన్నులతో పాటు నీటి పన్నుల వసూళ్లపైనా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పీఓఎస్ యంత్రాల ద్వారా జరుగుతున్న వసూళ్ల వివరాలను ఆర్ఐల వారీగా ప్రతిరోజూ నివేదించాలని, సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐటీ మేనేజర్ రమేశ్‌కు సూచించారు. గత ఏడాది ఇదే తేదీతో పోల్చి ప్రస్తుత వసూళ్ల పురోగతిని సమీక్షించారు.కమిషనర్ టి.వెంకన్న మాట్లాడుతూ పన్నుల వసూళ్ల మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, ఉప కమిషనర్ బీర్రు శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి పోటెత్తిన అర్జీలు!

ఒకేరోజు 213 ఫిర్యాదులు.. రెవెన్యూ శాఖకే అత్యధికంగా 52 దరఖాస్తులు
హౌసింగ్‌కు 35, జీడబ్ల్యూఎంసీకి 33 వినతులు..
సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



వరంగల్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్):

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 213 దరఖాస్తులు అందాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.అందిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించి అత్యధికంగా 52, హౌసింగ్ శాఖకు 35, జీడబ్ల్యూఎంసీకి 33, డీఆర్‌డీఏకు 24 వినతులు వచ్చాయి. జిల్లా సంక్షేమ శాఖకు 6, డీసీఎస్ఓకు 4, ఈడీఎస్‌సీ కార్పొరేషన్‌కు 3, వ్యవసాయ శాఖకు 3, విద్యాశాఖకు 2, డీఎంహెచ్ఓ/ఎంజీఎంకు 2, ఎల్‌డీఎంకు 2, ఉపాధి శాఖకు 1, పోలీస్ శాఖకు 1 దరఖాస్తు అందాయి. ఇతర శాఖలకు సంబంధించి మరో 45 వినతులు స్వీకరించారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ వసంత, డీఎంహెచ్ఓ రాజిరెడ్డి, హౌసింగ్ పీడీ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్రవణ్, డీబీసీడీవో పుష్పలత, డీపీవో కల్పన, వివిధ శాఖల అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై కాజీపేట పోలీసుల దాడి.. 320 గ్రాముల గంజాయి స్వాధీనం

గంజాయితో ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కాజీపేట, 23 నవంబర్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)



కాజీపేట ప్రాంతంలో గంజాయి అక్రమ విక్రయాలు, రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన నిఘాలో భాగంగా ఒక యువకుడిని అదుపులోకి తీసుకుని 320 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ముందు ఉన్న ఆర్టీసీ బస్ స్టాండ్ పరిసర ప్రాంతంలో సోమవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వస్తున్న వ్యక్తిని గుర్తించారు. పోలీసులను గమనించిన అతడు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో తనిఖీ చేయగా అతడి వద్ద ఉన్న తెల్లటి ప్లాస్టిక్ కవర్‌లో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. తూకం వేయగా మొత్తం 320 గ్రాముల గంజాయి ఉన్నట్లు నిర్ధారించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని సూరజ్ బన్సీ పవన్ సింగ్ (26), తండ్రి రామ్ సింగ్, కూలీ పని, విష్ణుపురి, కాజీపేట నివాసిగా గుర్తించారు. అతడి స్వస్థలం జానిపీరిలు, లక్ష్మీపురం గ్రామం, గీసుగొండ మండలం, వరంగల్ జిల్లా. నిందితుడి వద్ద నుంచి 320 గ్రాముల గంజాయి, గంజాయి ఉంచిన ప్లాస్టిక్ కవర్, పోకో కంపెనీకి చెందిన నీలిరంగు సెల్‌ఫోన్, టీవీఎస్ కంపెనీకి చెందిన నల్లరంగు ద్విచక్ర వాహనం (ఏపీ-02-సీజే-1069)ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. ఈ కేసును ఛేదించడంలో కాజీపేట పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ అధికారి జె. శ్యాంసుందర్, ఎస్సై శివ, ఐటీ కోర్ ఏఏవో సల్మాన్ పాషా, నేర విభాగం కానిస్టేబుళ్లు వి. క్రాంతి కుమార్, నరేష్, కుమారస్వామి, అశోక్, హెడ్ కానిస్టేబుల్ శ్రీను కీలక పాత్ర పోషించారు. వారి పనితీరును వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్, సెంట్రల్ జోన్ డీసీపీ ధారా కవిత, కాజీపేట ఏసీపీ పి. ప్రశాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీసులు యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి కొనడం, అమ్మడం, రవాణా చేయడం, వినియోగించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహితుల పరిచయాలు, రోజువారీ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గంజాయి అక్రమ విక్రయాలు లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి యువత భవిష్యత్తును కాపాడుకోవాలని, నేరరహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

భోగి' సినిమా ఫస్ట్ కాపీ చూశాక చాలా సాటిస్ఫాక్షన్ వచ్చింది : చార్మింగ్ స్టార్ శర్వా



చార్మింగ్ స్టార్ శర్వా తన ప్రతిష్టాత్మక చిత్రం 'భోగి' తో రగ్గడ్, ఇంటెన్స్ ప్రపంచంలోకి అడుగుపెట్టారు. సంపత్ నంది దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి ఆసక్తిని పెంచింది. తాజాగా మేకర్స్ గ్రాండ్ గా జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్ లో థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. సినిమాలోని ఆసక్తికరమైన ప్రపంచం, మిస్టరీతో కూడిన సంఘటనలు, వాటిని ఎదుర్కొనే కథానాయకుడి పోరాటాన్ని ట్రైలర్‌లో చూపించారు. 1960వ దశకం ప్రారంభంలో తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దులోని ఒక కల్పిత గ్రామం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ట్రైలర్‌లో గంగ పాత్రను పరిచయం చేశారు. తన చెల్లెళ్లతో గంగకు ఎంతో అనుబంధం ఉంటుంది. వారిని సొంత కూతుళ్లలా చూసుకుంటాడు. అయితే ఆ గ్రామం మొత్తం ఒక భూస్వామి ఆధీనంలో ఉంటుంది. అతని అధికారమే గ్రామస్తుల జీవితాలను శాసిస్తుంటుంది. ఆ గ్రామంలో ఒక వింత సంఘటన జరుగుతుంటుంది. ప్రతి అమావాస్య తర్వాత రోజు, సంప్రదాయంగా నిర్వహించే దిష్టి పూజ అనంతరం కొంతమంది యువకులు రహస్యంగా అదృశ్యమవుతుంటారు. అసలు ఆ యువకులు ఎందుకు మాయమవుతున్నారు? గ్రామంలో దాగి ఉన్న రహస్యాలు ఏమిటి? ఈ పరిస్థితులను గంగ ఎలా ఎదుర్కొన్నాడు? అనేదే ఈ సినిమా కథలో కీలకంగా ఉండబోతోంది. ఇంటెన్స్ కథలను, భారీ స్థాయి కథనాలను తెరకెక్కించడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంపత్ నంది ఈసారి మిస్టరీ అంశాలతో కూడిన రస్టిక్ డ్రామాను రూపొందించారు. ట్రైలర్‌లో చూపించిన వరల్డ్ బిల్డింగ్, క్యారెక్టరైజేషన్స్, విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. పైకి కనిపించే కథకు మించి ఇందులో మరిన్ని రహస్యాలు ఉన్నాయనే ఆసక్తిని ట్రైలర్ కలిగిస్తోంది.గంగ పాత్రలో శర్వా అద్భుతమైన ట్రాన్స్‌ఫర్మేషన్ చూపించారు. తన చెల్లెళ్లపై ఎంతో ప్రేమ, బాధ్యత ఉన్న ఒక పల్లెటూరి యువకుడిగా కనిపించారు. అదే సమయంలో తనకు ఎదురైన సవాళ్లను, గ్రామంలో ప్రశాంతతకు ముప్పు కలిగించే పరిస్థితులను ఎదుర్కొనే సమయంలో ఎంతో వైల్డ్ గా మారుతారు. తెలంగాణ యాసలో చెప్పిన డైలాగులు, ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ పాత్రకు మరింత బలాన్ని ఇచ్చాయి.అనుపమ పరమేశ్వరన్ ఆయనకు జోడీగా నటిస్తూ మంచి ఇంపాక్ట్ చూపించారు. డింపుల్ హయతి విభిన్న షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. మిగతా నటీనటుల పాత్రలు కూడా కథలో కీలకంగా ఉండబోతున్నాయి. 1960ల కాలం నాటి వాతావరణాన్ని కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైన్ అద్భుతంగా చూపిస్తోంది. సినిమాటోగ్రాఫర్ కిషోర్ కుమార్ ఆరోకియా గ్రామీణ వాతావరణాన్ని, కథలోని రా నేచర్‌ను తన విజువల్స్‌తో చక్కగా చూపించారు. భీమ్స్ సిసిరోలియో అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌లోని టెన్షన్, ఇంటెన్సిటీని మరింత పెంచింది. సస్పెన్స్, రా యాక్షన్, ఊహించని ట్విస్టులతో 'భోగి' ప్రేక్షకులకు ఒక ఆసక్తికరమైన అనుభూతిని ఇవ్వబోతోందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. భారీ అంచనాల మధ్య ఈ సినిమా నవంబర్ 27న వరల్డ్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో శర్వానంద్ మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. ప్రతి సినిమాకీ ఒక టెన్షన్ ఉంటుంది. కాకపోతే ఈ సినిమాకి నాకు ఎలాంటి టెన్షన్ లేదు. ఫస్ట్ కాపీ చూసినప్పుడే ఒక తెలియని సంతృప్తిని ఇచ్చాడు మా సంపత్ నంది. తను కథ చెప్పినప్పుడు నేను చాలాసార్లు టెన్షన్ పడ్డాను. డబ్బింగ్ చెప్పేటప్పుడు కూడా ఈ భాష నాకు కరెక్ట్‌గా వస్తుందా? నేను చెప్పగలనా? అనిపించింది. ఎందుకంటే ప్రతి భాష ఒక తల్లిలాంటిది. మనం అమ్మతో మాట్లాడినప్పుడు ఎంత గౌరవంగా మాట్లాడతామో, భాష విషయంలో కూడా ఆ గౌరవం మనకు ఉండాలి. ఈ సినిమాలో నా పాత్రతో మీ అందరినీ కన్విన్స్ చేయగలనని అనుకుంటున్నాను. ఎలాంటి లెక్కలు వేసుకోకుండా ఒక కథను నమ్మి, శర్వా ఒక నటుడిగా ఈ పాత్ర చేయగలడని బలంగా నమ్మారు మా నిర్మాత. అంత మంచి కథ చేసినందుకు రాధా మోహన్ గారికి థాంక్యూ. ఆయనకు ఎలాంటి కష్టం రాకూడదని కోరుకుంటున్నాను. ఒకవేళ ఎలాంటి కష్టం వచ్చినా మేమంతా ఆయన వెంట నిలబడతాం. అలాగే డిప్యూటీ స్పీకర్ గారికి ధన్యవాదాలు. మా ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ గారు ఎక్స్‌ట్రార్డినరీ హార్డ్ వర్క్ చేశారు. 1960లో పరిస్థితులు ఎలా ఉండేవో అచ్చంగా అలాగే చూపించారు. కేకే అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. భీమ్స్‌తో నా జర్నీ నరేష్ గారు చేసిన సినిమాతో మొదలైంది. ఇప్పుడు 'భోగి' సినిమాతో మళ్లీ వర్క్ చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం ఆయన క్రియేట్ చేసిన పాటలు మామూలుగా ఉండవు. చచ్చిపోయే వరకు గుర్తుండిపోయే పాటలు ఇవి. అంత అద్భుతంగా మ్యూజిక్ చేశారు. అలాగే ఈ సినిమాకి మరో ప్రధాన బలం మా చంద్రబోస్ గారు. ఒక్కొక్క పదం అద్భుతంగా రాశారు. పాటలకు ప్రతిరోజూ లక్షల వ్యూస్ పెరుగుతున్నాయి. ఇది డబ్బు పెట్టి, పుష్ చేసి చేసిన సినిమా కాదు. సినిమా మీద నమ్మకంతోనే ముందుకు వెళ్తున్నాను. అనుపమ, డింపుల్‌తో పాటు నా చెల్లెలి పాత్ర చేసిన అమ్మాయి.. ఇలా అందరూ అద్భుతంగా నటించారు. ఇమేజ్‌ను పక్కనపెట్టి, కథను నమ్మి చేసిన సినిమా ఇది. సంపత్ నందికి మాస్ మీటర్ బాగా తెలుసు. ఇందులో అందరి పెర్ఫార్మెన్స్ చూస్తుంటే చాలా ఆనందంగా అనిపించింది.దిలీప్ గారు అద్భుతమైన యాక్షన్ కొరియోగ్రఫీ చేశారు. గుణ్ణం గంగరాజు గారు, దేవా కట్టా గారు, సుజిత్, సంపత్ నంది గారు.. నా కెరీర్‌లో ఈ నలుగురినీ మర్చిపోలేను. 'భోగి' సినిమాతో సంపత్ నంది గారు నాలో కొత్త యాంగిల్‌ను ఇండస్ట్రీకి చూపించారు. సంపత్ గారికి థాంక్యూ. 'భోగి' గురించి చెప్పాలంటే.. తగ్గినోడికి తగలబెట్టడం కూడా తెలుసు. అనవసరంగా కెలకకండి.. తగలబెట్టి పడేస్తాడు. అందరికీ థాంక్యూ వెరీ మచ్. లవ్ యూ! డైరెక్టర్ సంపత్ నంది మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. టీజర్ రిలీజ్ అయిన తర్వాత విష్ చేసిన మాస్ మహారాజా రవితేజ గారికి, గోపీచంద్ గారికి, సాయి ధరమ్ తేజ్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. అందరూ సినిమాను అభినందించారు. వాళ్లందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది సంక్రాంతికి ముందు వచ్చే భోగి కాదు. చెడును చంపిన తర్వాత వచ్చే భోగి. బొగ్గులకుంట అనే గ్రామంలో చాలా కాలంగా ఉన్న బానిసత్వాన్ని, కొన్ని నమ్మకాలను మంటలో వేసి కొత్త వెలుగును నింపే క్యారెక్టర్‌లో మా హీరో శర్వానంద్ గారు కనిపిస్తారు. తెలంగాణలోని బొగ్గులకుంట గ్రామంలో జరిగే కథ ఇది. ఈ ప్రపంచమంతా ఎమోషన్ చుట్టూ తిరుగుతుంది. అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే అద్భుతమైన అనుబంధం చుట్టూ రాసుకున్న కథ 'భోగి'. ఈ సినిమా కోసం ఒక కొత్త దర్శకుడిలా పనిచేశాను. నేను ఈ సినిమా కోసం రోజుకు 16 గంటలు పనిచేస్తే, నా టీమ్ 20 గంటలు పనిచేసింది. ఈ కథ నేను చెప్పిన ఏకైక హీరో చార్మింగ్ స్టార్ శర్వానంద్ గారు. ఈ కథను ఆయనకు తప్ప మరొకరితో షేర్ చేసుకోలేదు. ఆయన కథ విన్న వెంటనే ఓకే చేశారు. అలా మొదలైన మా ప్రయాణం మూడేళ్లు కొనసాగింది. ఆయన ఇండియాలోనే ఉన్న ఫైనెస్ట్ యాక్టర్స్‌లో ఒకరు. ఈ సినిమాలో సర్‌ప్రైజ్ ప్యాకేజీ ఉంటుంది. శర్వానంద్ గారి క్లోజప్ షాట్స్ అద్భుతంగా ఉంటాయి. ఇంటర్వెల్, క్లైమాక్స్‌లో ఆయన చేసిన పెర్ఫార్మెన్స్ ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదు. అంత అద్భుతంగా నటించారు. ఈ సినిమాతో శర్వానంద్ గారికి నేషనల్ అవార్డు రావాలి. అంత అద్భుతంగా చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత శర్వానంద్ గారు ఫోన్ చేసి, "మా అమ్మ నాకు జన్మనిస్తే, మీరు నాకు మరో జన్మనిచ్చారు" అని చెప్పారు. ఒక డైరెక్టర్‌కు ఒక హీరో చెప్పే మాటకంటే గొప్ప అవార్డు ఉండదు. ఆ రోజే నేను సక్సెస్ అయిపోయాను. ఇప్పటివరకు శర్వానంద్ గారి బెస్ట్ చూశారు. ఈ సినిమాలో ఆయనలోని బీస్ట్ చూస్తారు. అలాగే అనుపమ అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. డింపుల్ కూడా ఈ సినిమాలో చాలా కొత్త క్యారెక్టర్ చేసింది. ఇందులో పర్ఫి గ్యాంగ్ మిమ్మల్ని భయపెడుతుంది. వాళ్ల పెర్ఫార్మెన్స్ కూడా చాలా బాగుంటుంది. అలాగే చెల్లెలి పాత్రల్లో నటించిన అందరూ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. భీమ్స్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. చంద్రబోస్ గారు ఈ సినిమా కోసం అన్ని పాటలు రాశారు. నాతో పాటు గత ఏడాదిగా ప్రయాణిస్తూనే ఉన్నారు. ఆయన సాహిత్యం వల్ల ఈ పాటలకు ఈరోజు ఇంత ఆదరణ లభించింది. ఇందులో కొన్ని పాటలు వింటే కళ్లల్లో నీళ్లు తిరుగుతాయి. అంత అద్భుతంగా రాశారు. ఈ సినిమాలో పనిచేసిన నటీనటులు, టెక్నీషియన్లు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాధామోహన్ గారితో నా జర్నీ ఎప్పుడూ సక్సెస్‌ఫుల్‌గానే ఉంటుంది. 'భోగి' కూడా అద్భుతమైన విజయం కాబోతోంది. నేను ఆయనలో నా తండ్రిని చూసుకుంటాను. ఏ ప్రాబ్లమ్ వచ్చినా ఆయన పక్కన ఉంటాను. ఒక కొత్త దర్శకుడు ఈ సినిమా చేశాడనే దృష్టితో చూడండి. మీకు నచ్చితే పదిమందికి చెప్పండి. మీడియాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నది ఒక్కటే. అందరికీ థాంక్ యూ. హీరోయిన్ డింపుల్ హయతి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాలో నేను చాలా కొత్త క్యారెక్టర్ చేశాను. ఇప్పటివరకు నా గ్లామర్ సాంగ్స్, డాన్స్ చూశారు. కానీ ఇది మాత్రం చాలా వైవిధ్యమైన క్యారెక్టర్. మందారం అనే పాత్ర చేయడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇది చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్. ఇలాంటి పాత్ర ఇచ్చిన డైరెక్టర్ సంపత్ నంది గారికి ధన్యవాదాలు. అలాగే ఈ సినిమాలో నేను తెలంగాణ యాసలో మాట్లాడాను. అనుపమతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. శర్వానంద్ గారు ఈ సినిమాలో చాలా కొత్తగా కనిపిస్తారు. కచ్చితంగా ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ సినిమా ప్రేక్షకులకు మంచి ఫలితాన్ని ఇస్తుందని నమ్ముతున్నాను. నిర్మాత కేకే రాధామోహన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. శర్వానంద్ గారికి ధన్యవాదాలు. మా టీమ్ ప్రతి ఒక్కరూ చాలా కష్టపడి పనిచేశారు. ఎక్కడా రాజీ పడకుండా ప్రేక్షకులకు ఒక క్వాలిటీ సినిమా ఇవ్వాలని ప్రయత్నించాం. అందరూ కూడా సినిమాకి ప్రాణం పెట్టి పనిచేశారు. శర్వానంద్ గారు పడిన కష్టం నేను కళ్లారా చూశాను. ఇది ఆయనకు డిఫరెంట్ మూవీ. ఆయన కష్టానికి ఫలితంగా ఆడియన్స్ ఈ సినిమాను సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాను. నవంబర్ 27న తప్పకుండా అందరూ థియేటర్లలో చూడండి. మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే ఈ సినిమాను చూసి ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో మాట్లాడుతూ.. నేను మ్యూజిక్ డైరెక్టర్‌గా నాకు మొదట అడ్వాన్స్ ఇచ్చింది రాధామోహన్ గారు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్‌గా పరిచయం అవ్వాల్సింది కూడా సంపత్ నంది గారి సినిమా ద్వారానే. సంపత్ నంది గారితో కలిసి 'రచ్చ' సినిమాకి పనిచేశాను. నా మొదటి సినిమా శర్వా గారితో చేశాను. సంపత్ నంది గారు మమ్మల్ని పెంచి పోషించి పెద్ద చేశారు. నాకు తోడుగా నిలిచిన పెద్దన్న సంపత్ నంది గారు. ఆయన మాకు మార్గదర్శకంగా ఉన్నారు. నాకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 'భోగి' కోసం శర్వానంద్ గారు, సంపత్ నంది గారు చాలా కష్టపడ్డారు. ఈ సినిమాకి ఏం చేయాలో అవన్నీ చేశాను. ఈ సినిమా కోసం శర్వానంద్ గారు పడిన కష్టాన్ని మీరు థియేటర్లలో చూస్తారు. ఆయన కష్టం కోసం మేమందరం నిలబడ్డాం. రాధామోహన్ గారు ఈ సినిమా కోసం పడిన శ్రమ, చేసిన కష్టం వృథా పోవు. ఆయన నమ్మకం నిజమవుతుంది. 'భోగి' సినిమా మామూలుగా లేదు. ఫైట్స్, యాక్షన్, ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా ఉన్నాయి. కచ్చితంగా చాలా పెద్ద విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను. డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచందర్ నాయక్ మాట్లాడుతూ.. శర్వానంద్ గారు, అనుపమ పరమేశ్వరన్ కాంబినేషన్ లో 'శతమానం భవతి' లాంటి అద్భుతమైన సినిమా వచ్చింది. అలాగే సంపత్ నంది, రాధామోహన్ గారి కాంబినేషన్‌లో 'బెంగాల్ టైగర్' వచ్చింది. ఇప్పుడు 'భోగి' సినిమా కూడా అద్భుతమైన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. చంద్రబోస్ గారు అద్భుతమైన పాటలు రాశారు. భీమ్స్ గారి మ్యూజిక్ వింటుంటే మన పల్లె వాతావరణం గుర్తుకొస్తుంది. ఆయన అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారు. ఇలాంటి అద్భుతమైన కాంబినేషన్‌లో వచ్చిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది. మళ్లీ పాత రోజులను తలపించేలా ఈ సినిమాను తీర్చిదిద్దిన టీమ్ అందరికీ అభినందనలు. లిరిక్ రైటర్ చంద్రబోస్ మాట్లాడుతూ.. నేను పుట్టిన గడ్డ తాలూకు భాష, యాస ఈ చిత్రంలో పాటలు రాసే అవకాశం నాకు దక్కింది. అన్ని పాటలు రాసే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ సంపత్ నంది గారికి, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. శర్వానంద్ గారు ఈ సినిమాలో అద్భుతంగా నటించారు. సినిమా ఘనవిజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమాలో నా సాహితీ ప్రస్థానంలో నిలిచిపోయే కొన్ని , పదాలు రాసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. కొరియోగ్రాఫర్ భాను మాస్టర్ మాట్లాడుతూ..ఇందులో 'ఎగిలి వారంగా' సాంగ్ కాన్సెప్ట్ సంపత్ నంది గారు చెప్పినప్పుడు నాకు ఆశ్చర్యంగా అనిపించింది. అదొక హీరో ఇంట్రడక్షన్ సాంగ్. అందులో యాక్షన్ ఉండదు. కానీ అద్భుతమైన కథ వుంది. ఆ పాట కచ్చితంగా మీ అందరినీ కదిలిస్తుంది. సంపత్ నంది గారు, శర్వానంద్ గారిలో ఒక ఫైర్ చూశాను. ఈ సినిమా కోసం ఆయన చాలా కష్టపడ్డారు. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన సంపత్ నంది గారికి ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది. డీఓపీ కిషోర్ కుమార్ మాట్లాడుతూ..ఈ సినిమా నాకు చాలా కొత్త అనుభవం. ఇక్కడి సామాజిక పరిస్థితులు, గ్రామంలో ఉండే వైవిధ్యం, పల్లె జీవనం.. ఇవన్నీ కూడా నేను ఎంతో నేర్చుకున్నాను. అలాగే సంపత్ నంది గారి నుంచి హ్యూమన్ ఎమోషన్స్ గురించి నేర్చుకున్నాను. ఆయన వాటిని అద్భుతంగా తెరపై పండించారు. ఈ సినిమాను షూట్ చేయడం కూడా చాలా ఛాలెంజింగ్‌తో కూడుకున్న విషయం. మా నిర్మాత ఎంతో పాజిటివ్‌గా ఉండి అన్నివిధాలా సహకరించారు. ఆయన ఇండస్ట్రీలో ఉన్న బెస్ట్ ప్రొడ్యూసర్స్‌లో ఒకరు రాధామోహన్ గారు. ఆర్ట్ డైరెక్టర్ కూడా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. శర్వా గారు అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. ఇది 100% హిట్ సినిమా'. ఈ వేడుకలో సినిమా యూనిట్ అందరూ పాల్గొన్నారు.

వృషకర్మ' సినిమా ట్రైలర్ నవంబర్ 25న రిలీజ్



యువ సామ్రాట్ నాగ చైతన్య ఇంతకుముందెన్నడూ చూడని కొత్త పాత్రలో నటిస్తున్న మైథలాజికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా డిసెంబర్ 4న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఎస్‌వీసీసీ, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు, బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మైథాలజీ, మిస్టరీ, సస్పెన్స్ కలయికతో ఒక భారీ సినిమాటిక్ స్పెక్టకల్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. పురాతన రహస్యాలు, మిస్టీరియస్ అంశాలతో కూడిన ఆసక్తికరమైన ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లబోతోంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను నవంబర్ 25న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. నెల్లూరులోని 'శ్రీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్'లో జరిగే గ్రాండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ట్రైలర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ కూడా సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ పోస్టర్‌లో నాగ చైతన్య ఇంటెన్స్, డిటర్మైండ్ ఎక్స్‌ప్రెషన్‌తో కనిపిస్తున్నారు. భుజంపై తాడు వేసుకుని, ఒక చేతిని ముందుకు చాపిన స్టైలిష్ లుక్ ఆకట్టుకుంటోంది. కళ్లద్దాలు, ఒత్తైన గడ్డంతో జయరామ్ కనిపిస్తుండగా, మరోవైపు కళ్లద్దాలు ధరించిన మీనాక్షి చౌదరి చేతిలో నిప్పుతో ఉన్న వస్తువును పట్టుకుని కనిపిస్తున్నారు. ఈ విజువల్ పోస్టర్‌కు మరింత మిస్టికల్ టచ్ ఇచ్చింది. డార్క్, ఎర్తీ టోన్స్‌తో రూపొందించిన ఈ పోస్టర్‌లో ఫైరీ రెడ్ స్మోక్, వెలుగుతున్న ఎలిమెంట్స్, పురాతన కాలాన్ని గుర్తుచేసే వృత్తాకార చిహ్నాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ విజువల్స్ సినిమా తెలియని రహస్యాలతో కూడిన కథా ప్రపంచాన్ని చూపించబోతున్నాయనే ఆసక్తిని పెంచుతున్నాయి. ముగ్గురు ప్రధాన పాత్రల విభిన్నమైన లుక్స్ కూడా క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఈ సినిమాలో స్పర్శ్ శ్రీవాస్తవ విలన్ పాత్రలో నటిస్తున్నారు. రఘుల్ డి హెరియన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, బి. అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ చేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ చేస్తున్నారు. నవంబర్ 25న ట్రైలర్ రిలీజ్ కానుండటంతో 'వృషకర్మ'లోని ఆసక్తికరమైన ప్రపంచం గురించి మరిన్ని విషయాలు తెలియనున్నాయి. డిసెంబర్ 4న ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM